# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

మొదటి పాఠము

## సుస్థిర విశ్వాస సూత్రములు

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్ఠింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
చరిత్ర ........ 2
అభివృద్ధి ........ 2
ఉద్దేశము ........ 4
లేఖనములు ........ 5
సాంప్రదాయిక బోధనలు ........ 6
అపొస్తలుల విశ్వాస ప్రమాణము ........ 10
పైపై పరిశీలన ........ 12
దేవుడు ........ 12
త్రిత్వము ........ 13
పురుష మూర్తులు ........ 16
సంఘము ........ 17
పాల్గొనుట ........ 18
పదిలపరచుట ........ 19
రక్షణ ........ 20
ప్రాముఖ్యత ........ 23
మూలాధారమైనది ........ 23
నిర్ణీత ప్రమాణము ........ 24
హేతుబద్ధమైన ఆధారం ........ 26
సార్వత్రికము ........ 28
క్రొత్త నిబంధన ........ 28
సంఘ చరిత్ర ........ 29
ప్రస్తుత పరిస్థితి ........ 31
ఐక్యము చేయబడుట ........ 33
ముగింపు ........ 36



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

మొదటి పాఠము

సుస్థిర విశ్వాస సూత్రములు

## ఉపోద్ఘాతము

ఒక చెట్టును చెట్టుగా, లేక ఒక ఇంటిని ఇల్లుగా లేక ఒక వ్యక్తిని వ్యక్తిగా ఏమి చేయుచున్నదోనని మీరెప్పుడైనా ఆలోచించారా? ఇదే ప్రశ్నను మరొక విధంగా అడిగితే, అది చెట్టుగా లేక ఇల్లుగా పిలువబడాలంటే అది ఏ యే లక్షణములను కలిగియుండవలెను? ఇవి తత్వశాస్త్రవేత్తలు వేల కొలది సంవత్సరాలుగా మననం చేస్తున్న జఠిలమైన ప్రశ్నలైయున్నవి. మనము క్రైస్తవ వేదాంత శాస్త్రమును అధ్యయనం చెయ్యాలని ఆశించినప్పుడు మనకు కూడా ఇదే విధమైన ప్రశ్న ఎదురవుతుంది. ఎంతైనా, మనం “క్రైస్తవులు”గా పరిగణలోనికి తీసుకునేవి లెక్కలేనన్ని సంఘాలున్నాయి. కాబట్టి, “క్రైస్తవ వేదాంత శాస్త్రమునకు ఏ యే సిద్ధాంతములు మూలాధారమైనవి మరియు ఆవశ్యకమైనవైయున్నవి?” అని ప్రశ్నించడం ప్రయోజనకరంగా ఉంటుంది.

సహజంగా, మనమీ ప్రశ్న అడుగుచుండగా, వేదాంత శాస్త్రము గూర్చి సరైన అవగాహనలేనివాడు సహితం రక్షింపబడవచ్చుననే విషయంలో మనకు స్పష్టత ఉండాలి. మనము క్రీస్తు యెడల కలిగియుండు నిబద్ధత మనలను క్రైస్తవులనుగా చేయుటకు సరిపోతుంది. అదే సమయంలో, ఏ వేదాంత వ్యవస్థయైనను “క్రైస్తవ వ్యవస్థ” అని పిలువబడుటకు అర్హత సంపాదించుకొనక మునుపు అది కలిగియుండవలసిన ఆవశ్యకమైన ఆలోచనలు అనేకమున్నవని చెప్పుకొనడం సమంజసమవుతుంది. సంఘము ఆరంభమైన ఆది శతాబ్దములు మొదలుకొని, అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఈ మూల నమ్మకముల యొక్క ప్రయోజనకరమైన సారాంశమును సమకూర్చుచునేయున్నది.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము, సుప్రసిద్ధమైన మరియు విరివిగా ఉపయోగింపబడుతున్న క్రైస్తవుల నమ్మకము యొక్క సారాంశమును గూర్చిన మా పరంపరలో ఇది మొదటి పాఠమైయున్నది. మేము ఈ పాఠమునకు సుస్థిరమైన విశ్వాస సూత్రములు అనే శీర్షికను ఎన్నుకున్నాము. ఎందుకనగా “క్రైస్తవులము” అని తమనుతాము పిలచుకొనువారందరు ఒప్పుకొను విధముగా అపొస్తలుల విశ్వాస ప్రమాణమును సూత్రముల లేదా సిద్ధాంతముల యొక్క సారంశముగా పరిగణిస్తాము. సంఘము యొక్క ఆరంభ శతాబ్దాలలో అపొస్తలుల విశ్వాస ప్రమాణము నానా విధములైన రూపములలో ఉపయోగింపబడింది. కాని అది దాదాపు క్రీ.శ. 700లో ల్యాటిన్ భాషలో ప్రమాణీకరించబడింది. ప్రజలలో బహుగా ప్రచిలితమైయున్న ఆధునిక తెలుగు అనువాదము ఈ క్రింది విధముగా నున్నది:

> పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవుని
> నేను నమ్ముచున్నాను.
> ఆయన అద్వితీయ కుమారుడును మన ప్రభువైన యేసు క్రీస్తును
> నమ్ముచున్నాను. ఈయన పరిశుద్ధాత్మ వలనకన్యయగు మరియ గర్భమున
> ధరింపబడి ఆమెకు పుట్టెను.
> పొంతు పిలాతు కాలమందు బాధపడి,
> సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి

అదృశ్యలోకములోనికి దిగెను.
మూడవ దినమున చనిపోయినవారిలో నుండి తిరిగిలేచి,
పరలోకమునకెక్కి
సర్వశక్తిగల తండ్రియైన దేవుని కుడిచేతి వైపున కూర్చుండియున్నాడు,
సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు అక్కడ నుండి ఆయన వచ్చును.
పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను.
పరిశుద్ధ సార్వత్రిక సంఘమును
పరిశుద్ధుల సహవాసమును
పాపక్షమాపణను
శరీర పునరుత్థానమును
నిత్యజీవమును నమ్ముచున్నాను. ఆమేన్.

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చిన చర్చ యొక్క సుస్థిరమైన విశ్వాస సూత్రములు మూడు భాగములుగా విభజింపబడియున్నవి. మేము ఈ ప్రమాణము యొక్క చరిత్రను వివరిస్తాము. రెండవదిగా, మేము దానిలోని ప్రకటనల యొక్క పైపై పరిశీలనను ఇస్తాము. మూడవదిగా, సంబంధిత సిద్ధాంతముల ఈనాటి ప్రాముఖ్యతపై దృష్టి కేంద్రీకరిస్తాము. అపొస్తలుల విశ్వాస ప్రమాణము వెనుక ఉన్న చరిత్రతో మొదలుపెడదాము.

## చరిత్ర

---

మనము అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క చరిత్రను అవలోకనము చేయుచుండగా, రెండు విషయాలపై దృష్టిని కేంద్రీకరిస్తాము. ఒక ప్రక్క దాని గ్రంథకర్తృత్వము మరియు అది కూర్చబడిన తేది వంటి విషయాలను పరిగణలోనికి తీసుకుంటూ ఈ ప్రమాణము అభివృద్ధిచెందిన విధానమును చూస్తాము. మరియు మరొక ప్రక్క ఈ ప్రమాణము యొక్క ఉద్దేశమేమిటో, దీనిని సిద్ధం చేసుకొని ఉపయోగించుట అవసరమైయున్నదని సంఘము తలంచుటకు గల హేతువేమో చూస్తాము. మొదట అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క చారిత్రాత్మక అభివృద్ధిని చూద్దాము.

### అభివృద్ధి

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును తొలి శతాబ్దములో పన్నెండు మంది అపొస్తలులే రచించారని ఒకప్పుడు నమ్మబడింది మరియు ఉపదేశించబడింది. ఈ విశ్వాస ప్రమాణములో ప్రత్యేకతగల పన్నెండు వేదాంతశస్త్రపరమైన ప్రకటనలను ఒక్కొక్క అపొస్తలుడు సమకూర్చాడని కూడా చెప్పుకొనబడింది. ఏది ఏమైనా, వాస్తవముగా ఇదే జరిగిందని, లేదా ఈ ప్రమాణము రచింపబడుటలో అపొస్తలులలో ఎవరైనాగాని ప్రత్యక్ష పాత్ర వహించారని చెప్పుకోడానికి ఇంచుమించుగా రుజువేమియు లేదు. కాని ఈ ప్రమాణమును అపొస్తలులు వ్రాయనట్లయితే, మరి ఎవరు వ్రాసారు?

> ఈ ప్రమాణమునకు గ్రంథకర్త అంటూ ఎవరూ లేరు కాబట్టి అపొస్తలుల విశ్వాస ప్రమాణమును ఎవరు రచించారనే ప్రశ్న చర్చనీయాంశముగానే మిగిలియున్నది. దాదాపు నిశ్చయముగా ఈ ప్రశ్నలు క్రీస్తు తరువాత నలభై లేదా యాభై సంవత్సరముల కాలములో బాప్తిస్మము పొందనైయుండిన అభ్యర్థులను అడిగిన ప్రశ్నలైయున్నవి. కాబట్టి, “నీవు పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవుని నమ్ముచున్నావా?” అని ఒకనిని ప్రశ్నించేవారు. ఈ విషయం మనకు తెలియును ఎందుకనగా వారి బాప్తిస్మపు అనుభవములను గూర్చి అనేకులు మాటలాడుకొనుచుండుట ఇలాంటి నానా విధములైన ప్రశ్నలను సూచిస్తుంది. మరియు క్రీ.శ. 200 నాటికి, తెర్తుల్లు (Tertullius) ఇంచుమించుగా అపొస్తలుల విశ్వాస ప్రమాణముతో సమరూపముగల పాత రోమా విశ్వాస ప్రమాణమని పిలువబడుచున్నదానిని ప్రస్తావిస్తూ, “. . . అని నీవు నమ్ముదువా,” “. . . అని నీవు నమ్ముదువా?” అని బాప్తిస్మము పొందనైయుండిన అభ్యర్థులను అడిగిన ప్రశ్నలతో సంబంధముగలదానిగా ఆయన సూచిస్తున్నాడు. స్వతహాగా, అపొస్తలుల విశ్వాస ప్రమాణమును మొట్టమొదటిసారి క్రీ.శ. 390లో రూఫీనస్ (Rufinus) అనే వ్యక్తి ప్రస్తావించాడు. మరియు పన్నెండు మంది అపొస్తలులలో ఒక్కొక్కరు, ఇస్కరియోతు యూదా స్థానములో ఎంపిక చేసుకొనబడిన మత్తీయతో సహా, ప్రమాణములోని ఒక్కొక్క ధృవీకరణమును పలికారనే కథతో గల సంబంధమును ఈయన తెలుపుతున్నాడు. ఈ సిద్ధాంతమునకు ఆధారముగా నిలువగల రుజువేదియులేదు, కాని వాస్తవానికి, ఈ ధృవీకరణములు అలనాటి అపొస్తలులనే ప్రస్తావించుచున్నవనే అభిప్రాయము, నిశ్చయంగా మంచి ఆధారముగలదైయున్నది.
>
> — డా. జాన్ ఆస్వాల్ట్

ఆది క్రైస్తవుల రచనలలో, అపొస్తలుల విశ్వాస ప్రమాణమును పోలిన అవశ్యకమైన సిద్ధాంతములకు సంబంధించిన అనేక జాబితాలున్నాయి. ఒక ప్రక్క మూలాధారమైన నమ్మకములను జాబితాగా కూర్చుచు కొంత మేరకు వివరముగా వర్ణించు విశ్వాస సంబంధమైన నియమములున్నాయి. ఉదాహరణకు, ఓరిగెన్ రచించిన ఆన్ ఫస్ట్ ప్రిన్సిపుల్స్ అనే పుస్తకములో విశ్వాసమునకు సంబంధించిన ఒక నియమమును ప్రారంభములోనే చేర్చాడు. ఐరిసెయస్ రచించిన ఎగైనెస్ట్ హెరసీస్ అనే ప్రఖ్యాతిగాంచిన తన మొదటి పుస్తకం, పదవ అధ్యాయంలో చేర్చాడు. ఇటువంటి విశ్వాస సంబంధమైన నియమములు సంఘము యొక్క బోధనలను పదిలపరచుటకు ఉద్దేశింపబడినవి. మరియు సంఘ సభ్యులకు – ముఖ్యముగా సంఘ నాయకులకు శిక్షణ ఇచ్చుటకు ప్రయోజనకరమైనవి. అనేకసార్లు, ఈ నియమములు ఒక సభ నుంచి మరొక సభకు వేర్వేరుగా ఉండినవి. సర్వసాధారణంగా, వాటిలో ప్రాముఖ్యమైన సిద్ధాంతములను గూర్చిన ధృవీకరణములు, మరియు నైతిక ఉపదేశములు మరియు సంప్రదాయములు కలిసియుండినవి.

మరొక వైపు, కొన్ని ప్రాచీన సిద్ధాంతపరమైన జాబితాలు విశ్వాస ప్రమాణముల రూపంలో ఉన్నాయి. ఇవి సంఘము యొక్క విశ్వాస నియమము, మరి ముఖ్యముగా దాని అతిప్రధానమైన నమ్మకములను గూర్చిన సిద్ధాంతముల భాగాలను క్రోడీకరించిన చిన్న చిన్న జాబితాలై యుండినవి. ఇవి తరచుగా బాప్తిస్మముల వంటి ప్రార్థన ప్రకరణ ఏర్పాట్లలో వల్లింపబడినవి. మొదటి మరియు రెండవ శతాబ్దములలో, బహుశా ప్రతి ఒక్క స్థానిక సంఘము దాని దాని సొంత విశ్వాస ప్రమాణము, లేదా క్రోడీకరించబడిన అత్యావశ్యకమైన బైబిలు సంబంధమైన సత్యము కలిగియుండవచ్చు. కాని మూడవ లేదా నాలుగవ శతాబ్దము నాటికి, కొన్ని విశ్వాస ప్రమాణములు తలెత్తుచు అతి ప్రాముఖ్యతను సంపాదించుకొనుచు బహువిధ సంఘములలో ఉపయోగింపబడుచుండినవి.

ఈ విధంగా ప్రఖ్యాతిగాంచిన ఒక ప్రాచీన విశ్వాస ప్రమాణము రోమా పట్టణములోని సంఘము ధృవీకరించిన విశ్వాస ప్రమాణము. దీనిని రోమీయుల విశ్వాస ప్రమాణము అని పిలిచేవారు. ఈ విశ్వాస ప్రమాణము అపొస్తలుల విశ్వాస ప్రమాణమునకు చాలా దగ్గర పోలికగలదైయున్నందున అపొస్తలుల విశ్వాస ప్రమాణము కేవలము రోమీయుల విశ్వాస ప్రమాణమునకు తరువాత రోజులలో ఇవ్వబడిన ఒక అనువాదము మాత్రమే అని కొందరు పండితులు నమ్ముతారు.

కాని దాని ఖచ్చితమైన మూలములతో నిమిత్తము లేకుండా, అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఎట్టకేలకు, ముఖ్యముగా పాశ్చాత్య సంఘాలలో, విస్తృతమైన ప్రయోగములోనికి వచ్చిందనే విషయం ఎలాంటి సందేహము లేకుండా ఉంది. ఆరంభ శతాబ్దములలో, దీని ఖచ్చితమైన పద సముదాయము ఒక సంఘము నుండి మరొక సంఘమునకు వేరుగా ఉండేది. కాని ఎనిమిదవ శతాబ్దములో ఈ పద సముదాయము ఈనాడు మనము గుర్తించి అనునిత్యము ఒప్పుకొనుచున్న రూపములోనికి సర్వసాధారణంగా ప్రమాణీకరింపబడింది.

ఈ విశ్వాస ప్రమాణము యొక్క చారిత్రాత్మక అభివృద్ధిని గూర్చిన అవగాహనను దృష్టిలో పెట్టుకొని, అపొస్తలుల విశ్వాస ప్రమాణమును సృష్టించుకొని దానిని వాడుటకు వెనుక గల ఉద్దేశమును చూద్దాము.

## ఉద్దేశము

మన రోజుల్లో, అనేక మంది క్రైస్తవులు విశ్వాస ప్రమాణములను శంకిస్తారు. ఇందుకు గల హేతువేమిటో అర్థం చేసుకొనడం అంత కష్టమేమీ కాదు. విశ్వాస ప్రమాణమునకు లేఖనములకున్న అదే అధికారం ఉన్నదని చాలా తక్కువ మంది నిర్మొహమాటంగా స్వాధికారంతో చెప్పుచున్నప్పటికీ, కొన్ని సార్లు సద్భావముగల క్రైస్తవులు కొన్ని విశ్వాస ప్రమాణములు బైబిలుకే సమానవైనట్టుగా భావిస్తుంటారు. కాని అది సిద్ధాంతపరంగా కావచ్చు లేదా ఆచరణలో కావచ్చు, ఏ విశ్వాస ప్రమాణమైనను ఎప్పుడైనను ఈ స్థాయికి హెచ్చింపబడకూడదు.

బైబిలు మాత్రమే మనకు ప్రేరేపింపబడిన, పొరపాటులేని విశ్వాస నియమము మరియు ఆచరణయైయున్నది. మరొక ప్రక్క విశ్వాస ప్రమాణములు, లేఖనములను గూర్చిన మన గ్రహింపును క్రోడీకరిస్తూ పొరపాటుపడగల బోధన సాధనములైయున్నవి. మనము ఇకముందు చూడబోతున్నట్టుగా, అపొస్తలుల విశ్వాస ప్రమాణము క్రైస్తవులు బైబిలు ఉపదేశములను నేర్చుకొనుచు, వాటి పట్ల యథార్థపరులుగా నిలిచియుండగలుగుటకు సహకారముగా నుండే సాధనముగా సృష్టించబడింది.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క ఉద్దేశమును మూడు అంచెలలో విచారించి చూద్దాము. మొదటిగా, లేఖనములను యథార్థమైన సిద్ధాంతము యొక్క ప్రాథమికమైన కోశాగారముగా పరిగణిద్దాము. రెండవదిగా, సంఘము యొక్క సాంప్రదాయికమైన ఉపదేశములను లేఖనముల ధృవీకరణములుగా ఎంచుదాము. మరియు మూడవదిగా, అపొస్తలుల విశ్వాస ప్రమాణము సంఘము యొక్క సాంప్రదాయికమైన లేఖనములను గూర్చిన గ్రహింపులను క్రోడీకరించుటకు ఉద్దేశింపబడినదానిగా చూద్దాము. మన సిద్ధాంతమునకు బైబిలే మూలాధారమనే విషయాన్ని ప్రతిష్ఠించుకొనిన క్రైస్తవులు ఎల్లప్పుడు ధృవీకరించారనే వాస్తవముతో మొదలుపెడదాము.

## లేఖనములు

ఆది సంఘ పితామహుడు ఓరిగెన్ ఆన్ ఫస్ట్ ప్రిన్సిపుల్స్ అనే తన పుస్తకములో, మూడవ శతాబ్దము తొలి రోజుల్లో వ్రాయబడిన దాని పీఠికలో వ్రాసిన ఈ మాటలు ఒకసారి గమనించండి:

> విశ్వసించువారందరు . . . క్రీస్తు పలికిన మాటలు మరియు చేసిన బోధలను మించి ఏ యితరమైన మూలాధారమునుంచైనాగాని ఒక మంచి ఆనందకరమైన జీవితము కొరకు మనుష్యులను పురికొలుపు తెలివిని పొందలేరు. క్రీస్తు పలికిన మాటలు అంటే, ఆయన మానవునిగా ఉన్నప్పుడు పలికిన మాటలు మాత్రమే అని మేము భావించడం లేదు . . . ఏలయనగా ఆ కాలమునకు మునుపు, దేవుని వాక్యమైయున్న క్రీస్తు మోషేలోను ప్రవక్తలలోను ఉండెను . . . అంతేగాక . . .ఆయన పరలోకమునకు ఆరోహణమైన తరువాత తన అపొస్తలుల ద్వారా మాట్లాడెను.

లేఖనమంతా క్రీస్తు మాటయైయున్నది, మరియు అది నిజమైన సమస్త సిద్ధాంతమునకు మూలాధారమైయున్నది అని ఓరిగెన్ ఉపదేశించాడు.

మూడవ శతాబ్దపు ఆరంభములో నివసించిన బిషప్ హిప్పోలిటస్ వ్రాసిన ఎగైనెస్ట్ ది హెరసి అఫ్ వన్ నోయిటస్ అనే పుస్తకములోని 9వ భాగములో ఆయన వ్రాసిన మాటలను వినండి:

> సహోదరులారా, ఒకే దేవుడు ఉన్నాడు, ఆయనను గూర్చిన జ్ఞానమును మనము లేఖనములలో నుండిగాక, వేరే ఏ మూలము నుండియైనా సంపాదించుకొనలేము.

బైబిల్ అంతయు క్రీస్తు మాటే, అది విశ్వాసులకు అపొస్తలుల ద్వారా ఇవ్వబడినది అని ఆది సంఘము నమ్మింది. ఈ విషయములో, వేదాంతవేత్తలు తరచుగా సోల స్క్రిప్చుర లేక లేఖనములు మాత్రమే అనే అంశమును ధృవీకరించారు. లేఖనము మాత్రమే పొరపాటుపడనేరని విశ్వాస నియమము, మరియు వేదాంతశాస్త్రపరమైన ఏ వాదోపవాదములోనైనను అదే అంతిమ తీర్పరియైయున్నదనేది దృష్టికోణమైయున్నది.

దీనికి సంబంధించిన స్పష్టమైన ఒక ఉదాహరణను మనము క్రీ.శ. 370లో కైసరయకు బిషప్ గా ఎన్నుకొనబడిన బాసిల్ రచనలలో చూడగలము. సంఘ సంప్రదాయములు లేక వాడుకల విషయములో బాసిల్ ఒక బలమైన సమర్థకుడైయుండెను, మరియు ఈ సంప్రదాయముల జాడను అపొస్తలులలో

చూడగలమనే తన నమ్మకములను చాలాసార్లు వ్యక్తం చేసాడు. అయినప్పటికీ, ఆ సంప్రదాయముల సత్యసంధత్వము గూర్చి ప్రశ్నలు తలెత్తినప్పుడెల్లా, లేఖనములే అంతిమ అధికారమని ఆయన అంగీకరించాడు. బాసిల్, వైద్యుడైన యూస్టేతియస్ కు రచించిన Letter 189లో గల మాటలు ఇలా ఉన్నాయి:

> మన ఇరువురి మధ్య దేవుని చేత ప్రేరేపింపబడిన లేఖనమే నిర్ణయించనీయండి; మరియు సిద్ధాంతములు దేవుని వాక్యముతో సామరస్యముగలవైయున్నవని కనుగొనబడునది ఏ పక్షమైనను, ఆ పక్షమునకే సత్యమనే ఓటు వేయబడుతుంది.

కొన్ని సంఘములు వారి విశ్వాస నియమము విషయములో ఆచారానుగుణమైన అభిప్రాయములను ధృవీకరించాయనియు, ఇతర సంఘములు పరస్పరం విరుద్ధమైన వాడుకలు కలిగియుండినవనియు ఇక్కడ బాసిల్ అంగీకరిస్తున్నాడు. కాబట్టి, విషయాన్ని పరిష్కరించుటలో అత్యున్నతమైన అధికారము లేఖనములదే అని ఆయన విన్నవించుకొంటున్నాడు.

ఆది సంఘము దాని సకల సిద్ధాంతముల మూలాధారం విషయములో లేఖనములనే బహు బలముగా నమ్మింది. కాని లేఖనముల బోధలను క్రోడీకరించడానికి మరియు కాపాడుకొనడానికి యింకను సంఘము యొక్క సాంప్రదాయమైన ఉపదేశములపైనే ఆధారపడింది.

## సాంప్రదాయిక బోధనలు

ఇప్పుడు, దాని సంప్రదాయికమైన ఉపదేశములను పదిలపరచవలసిన అవసరమున్నదని సంఘము ఎందుకు అనుకున్నదో ఆలోచించడం సహేతుకమవుతుంది. సామాన్యంగా బైబిలును పదిలపరచుకుంటూ, బైబిలే తనంతట తాను మాటలాడునట్లు అనుమతించడం సరిపోయియుండలేదా?

> అది సరే, కాని సంఘము నమ్ముతున్న విషయాలను గూర్చి సంక్షిప్తమైన, స్పష్టమైన ప్రకటనలను సూత్రీకరించుకొనవలసిన అవసరమున్నది. ఎందుకనగా అపొస్తలులు బోధించిన మరియు బైబిలు బోధిస్తున్న బోధలతో పొంతనలేని విషయాలను బోధించు అబద్ధ బోధకులున్నారనేది ముఖ్యమైన హేతువైయున్నది. కాబట్టి, మరి ముఖ్యముగా ఆ అబద్ధ బోధలకు ప్రతిస్పందనగా, సంఘము అది నమ్ముతున్న విషయాలను గూర్చి స్పష్టమైన ఒక ప్రకటన సారాంశమును రూపొందించుకొనవలసిన అవసరం ఏర్పడింది.
>
> — డా. కే. ఎరిక్ థోయెన్స్

> సంఘము యొక్క విశ్వాసమునకు లేఖనములు మూలాధారమైయున్నవి. కాని సహజంగానే, లేఖనములు సుదీర్ఘమైనవైయుండినవి మరియు అక్షరాస్యత చాలా వరకు పరిమితమైనదైయుండెను. కాబట్టి సంఘ సభ్యులు బైబిలంతటిని చదవనక్కరలేకుండా విశ్వాసమనగా ఏమిటో అర్థంచేసుకొని దానిని అభ్యాసించుకొనగలుగునట్లు ప్రాథమిక సిద్ధాంతములను ఒక్క విశ్వాస ప్రమాణముగా క్రోడీకరించడమే సంఘము చేయగలిగిన ఉత్తమమైన కార్యమైయుండెను.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

— డా. రియాద్ ఖాస్సిస్, అనువాదము

> అపొస్తలుల విశ్వాస ప్రమాణము ముఖ్యముగా విలువైనదైయుండెను. ఆది సంఘ చరిత్రలో అది అగత్యము కూడా అయ్యింది ఎందుకనగా లేఖనముల ప్రామాణిక గ్రంథం క్రీ.శ. 397 వరకు లాంఛనప్రాయంగా యేర్పడలేదు. కాబట్టి సంఘము యొక్క అధికారపూర్వకమైన విశ్వాసం ఏమైయుండినది? ఆది అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో క్రోడీకరించబడింది. కాని ఆ సమయములో మనకు బైబిలు ఉండేది. అలాంటప్పుడు, మనము విశ్వాస ప్రమాణమును ఎందుకు కొనసాగించాలి? ఎందుకనగా మనము ప్రజలను క్రైస్తవులనుగా స్వీకరించకమునుపు వారు బైబిలంతటిని గ్రహించవలెనని మనము వారి నుండి ఆశించలేము. అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఆవశ్యమైయున్న బైబిలు బోధలను యిప్పటికిని సామాన్యశైలిలో క్రోడీకరించుచున్నది. ఈ హేతువునుబట్టి, దానిని నేడు సహితం ఉపయోగించవలెను.

— డా. పాల్ ఛాంగ్, అనువాదము

అబద్ధ బోధకులు సంఘములో అనేక సమస్యలు సృష్టించారు. కొందరైతే సువార్తలోని కేంద్ర విషయాలనే ఒప్పుకోలేదు. ఈ పరిస్థితులకు ప్రతిస్పందనగా, విశ్వాస సంబంధమైన ప్రాథమిక విషయమును సకల క్రైస్తవులు తెలిసికొని ధృవీకరించునట్లు దైవభక్తిగల క్రైస్తవ నాయకులు లేఖనములలోని అతి ప్రధానమైన ఉపదేశములను గూర్చి సంక్షిప్త సారంశములను సృష్టించారు. సమస్యను ఓరిగాన్ తాను రచించిన ఆన్ ఫస్ట్ ప్రిన్సిపుల్స్ లోని మరొక పీఠిక విభాగములో వర్ణించిన విధానాన్ని గమనించండి:

> వారు క్రీస్తు అభిప్రాయములనే అంటిపట్టుకొనియున్నారని అనుకొనేవారు అనేకులున్నారు, మరియు వారి పితరులకంటే భిన్నంగా ఆలోచించేవారు కూడా వీరిలో కొందరున్నారు. అట్లయినను సంఘము యొక్క ఉపదేశము, క్రమప్రకారమైన పరంపరానుక్రమముగా అపొస్తలుల నుంచి అందించబడినదిగా, మరియు నేటికీ సంఘములలో నిలిచియున్నదిగా, యింకను పదిలపరచబడుచున్నదిగా, క్రైస్తవ సంఘ సంబంధము మరియు అపొస్తలుల సంప్రదాయము నుంచి ఏ విధంగాను భిన్నమైనదైయుండని సత్యముగా అదొక్కటే అంగీకరింపబడుటకు యోగ్యమైనదైయున్నది.

ఇక్కడ ఓరిగన్ మాటలను గమనించండి. సంఘము యొక్క ఉపదేశము పొరపాటుపడజాలనిదై యుండినది, లేదా అది ఎల్లప్పుడు సంపూర్ణమైనదై యుంటుందని ఆయన చెప్పలేదు. విశేషంగా, సంఘము యొక్క ఉపదేశము సత్యమైన విషయంగా అంగీకరింపబడవలెనని ఆయన చెప్పాడు. ఎందుకనగా అపొస్తలుల నుంచి అది క్రమానుగుణమైన పరంపరానుక్రమ విధానములో అందజేయబడింది మరియు ఆయన కాలము నాటి వరకు పదిలపరచబడింది. అనగా, ఓరిగన్ దినములలో, సంఘము

యొక్క ఉపదేశము యింకను లేఖనములలోని క్రీస్తు మాటల యొక్క ఖచ్చితమైన సారాంశమైయుండెను అని మరొక మాటలో చెప్పుకొనవచ్చు. ఈ కారణాన్నిబట్టి, ఆయన కాలములోని సంఘ సిద్ధాంతములను పరీక్షించుటకుగాను దానిని ఒక “ప్రమాణము”గా లేక “విశ్వాస విషయమైన నియమము”గా ఉపయోగించగలిగింది. కాని అంతిమ అధికారం క్రొత్త నిబంధనలో నిలిచియున్నదిగాని సంఘములో కాదు.

అనేక జోడింపులతో చేయబడిన ఒక గొలుసును గూర్చి ఆలోచిస్తే మనము ఈ అభిప్రాయాన్ని సోదాహరణంగా చిత్రీకరించవచ్చు. లేఖనములలో అందుబాటులోనున్న క్రీస్తు ఉపదేశములనే అంటిపెట్టుకొనియుండవలెనని ఆది సంఘము ఆశించింది. ఇది క్రీస్తును తొలి జోడింపుగా చేస్తుంది. అపొస్తలులు క్రీస్తుతో ప్రత్యక్ష సంబంధం కలిగియుండిరి, మరియు వారు ఆయన చేత ప్రత్యక్షంగా ఉపదేశించబడిరి. కాబట్టి, వారి ఉపదేశములు గొలుసులోని రెండవ జోడింపైయున్నవి. అపొస్తలులు క్రీస్తును గూర్చిన వారి తెలివిని లేఖనములలో పదిలపరచారు. ఇది లేఖనములను గొలుసులోని మూడవ జోడింపుగా చేస్తుంది. ఈ మూడు జోడింపుల్లోని ప్రతి ఒక్కటి కూడా పరిపూర్ణమైనది మరియు పొరపాటుపడజాలనిదై యుండినది ఎందుకనగా ఇదంతా పరిశుద్ధాత్మ పర్యవేక్షణ క్రింద కొనసాగింది.

కాని నాలుగవ జోడింపు, సంఘము యొక్క సాంప్రదాయికమైన బోధలకు భిన్నమైనదిగా ఉండేది. ఈ వాడుకలు ఒకరి నుంచి మరొకరికి అందజేయబడినప్పుడు అవి పొరపాటుపడనివైయుండలేదు; అవి తప్పులు లేకుండా ఉంటాయని పరిశుద్ధాత్మ అభయమొసగలేదు. వాస్తవానికి, మనమిదివరకు చూసిన విధంగా, కొన్ని సంఘముల వాడుకలు ఇతరుల వాడుకల చేత పరస్పరం వ్యతిరేకింపబడినవి.

ఈ ఉపదేశములలో కొన్ని అభ్యసింపబడుచున్న అల్పమైన అంశాలకు-లేఖనములు సూటిగా ప్రస్తావింపని విషయాలకు- సంబంధించినవైయున్నవి. కాని లేఖనముల, ముఖ్యంగా అపొస్తలుల విశ్వాస ప్రమాణములో పేర్కొనబడినటువంటి, పెద్ద పెద్ద సుస్థిర విశ్వాస సూత్రములకు సంబంధించిన విషయాల ములార్థమును ఇతర సంప్రదాయములు క్రోడీకరించాయి.

ఈ ప్రధాన నమ్మకములను గూర్చి చెప్పుకొనబడినప్పుడు, సాంప్రదాయములు అనేక సంఘ నాయకుల చేత అనేక చోట్ల యుగయుగములయందంతటను రూఢిపరచబడినవి. అంతమాత్రమే గాక, సూటిగా లేఖనములతో చేయబడిన పునర్విమర్శ చేత అవి నిజమని నిరూపింపబడినవి. ఈ హేతువునుబట్టియే సంఘము యొక్క సాంప్రదాయికమైన ఉపదేశములను విశ్వాస విషయక నియమముగా ఏర్పాటు చేయుట విషయములో ఓరిగెన్ తన ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నాడు.

అలా అయినప్పటికీ, ఈ జోడింపు పొరపాటుపడజాలనిదైయుండలేదు. సంఘములు, సమాలోచన సభలు, మరియు క్రైస్తవులైనవారు వ్యక్తిగతముగా, పొరపాట్లు చేయడమనేది ఎల్లప్పుడు సాధ్యమయ్యే విషయముగానే ఉండినది. సిప్రియన్, మూడవ శతాబ్దము నాటి కార్తేజ్ బిషప్, ఎపిస్టల్ 73 అనే తన రచనలో స్తెఫెను, రోమా పట్టణ బిషప్ పాటించుచుండిన సిద్ధాంతములకు వ్యతిరేకంగా రచించిన ఈ క్రింది మాటలు వినండి:

> కొందరిలో చొరబడిన వాడుకయైనను, సత్యము నిలువకుండునట్లు మరియు విజయమొందకుండునట్లు దానిని నిరోధించనేరదు; ఏలయనగా సత్యము లేని/కాని వాడుక ప్రాచీన కాలపు తప్పుడు అవశేషమవుతుంది.

కొన్ని ప్రాచీన క్రైస్తవ దృక్పథములు మరియు ఆచరణలు మనకు అపొస్తలులు అందజేసిన సత్యములో వేరుపారినవైయుండలేదనేది సిప్రియన్ చెప్పిన మాట. దానికి బదులుగా, అవి ప్రాచీన కాలపు తప్పుడు అవశేషములై – సంఘములోనికి ఏనాడో చొరబడిన తప్పులైయుండినవి. వాస్తవానికి, సంఘము దాని విశ్వాస విషయిక నియమమును వ్రాతపూర్వక రూపములో పదిలపరచుకొనుటను ప్రాముఖ్యమైన విషయంగా చేసింది, సరిగ్గా మానవులు పొరపాటుపడుటకు అవకాశముగలదను ఈ సమస్యయే. ప్రపంచమందంటను ఉన్న క్రైస్తవులందరు వారి సిద్ధాంతములను సాంప్రదాయికమైన విషయాలతో పోల్చుకొనగలుగుదురనే విషయాన్ని ధృడపరచుకొనుటకు ఓరిగెన్ మరియు ఇతర ఆది సంఘ పితరులు సంఘము యొక్క విశ్వాస విషయిక నియమమును వ్రాతపూర్వకముగా పదిలపరచుకొనిరి. వారి తీర్పులు ఆ యా స్థలములలోనున్న మరియు ఆ యా కాలములకు సంబంధించిన క్రైస్తవులకు సమాచారమును అందించునట్లు సంఘముల సమాలోచన సభలు సంప్రదాయికమైన ఉపదేశములను కూడా రికార్డు చేసాయి.

అన్ని సందర్భాలలోను, అపొస్తలుల బోధలను విశ్వాసులు సరిగా అర్థం చేసికొనునట్లుగా, వారు క్రీస్తు మాటలను గట్టిగా పట్టుకొని వాటి ప్రకారమే జీవించునట్లును, సంఘములు లేఖనముల మూలార్థము నుంచి పెడదారి పట్టుటలేదని నిశ్చయపరచుకొనడమనేది సంఘము దాని సంప్రదాయికమైన ఉపదేశములను పదిలపరచుటలో గల లక్ష్యమైయుండినది.

> బైబిలు ఒక పెద్ద గ్రంథమైయున్నది, గనుక నీవు ఒక విధంగా చూస్తే, దానంతట అదే నీతో మాటలాడునట్లు నీవు చేయజాలవు. నీవు దానికి ఒక మంచి సారంశమును సిద్ధంచేసికొనవలెను. క్రొత్త నిబంధనలోనే క్రీస్తు ఎవరనే సిద్ధాంతంపై పెద్ద పెద్ద సవాళ్లున్నాయి. అపొస్తలులు వాదోపవాదములు చేయుటకు ప్రయత్నిస్తూ, "లేదు, సత్యము ఇదే" అని చెప్పుచుండుటను నీవు గమనించగలవు. ఇదే సమస్య క్రీ.శ. రెండవ శతాబ్దములోనికి కొనసాగుచున్నది. యేసు ఎవరైయున్నారనే సిద్ధాంతము మరియు బైబిలు స్వభావమేమైయున్నదనే విషయాలకు సంబంధించి కొన్ని పెద్ద సవాళ్లున్నాయి. కాబట్టి వారు బైబిలు సంబంధమైన విశ్వాసమును సాధ్యమైనంత సంక్షిప్తంగాను, స్పష్టంగాను మరియు సూటిగాను క్రోడీకరించాల్సి వచ్చింది. అపొస్తలుల విశ్వాస ప్రమాణము తలెత్తుటకు గల కారణం ఇదే. వారు వాస్తవంగా బైబిలునకు ఏదో చేర్చాలని ప్రయత్నించడం లేదనేది జ్ఞాపకముంచుకొనవలసిన ముఖ్యమైన విషయమైయున్నది, వారు విశదపరచుటకును సంబంధిత అర్థమును వెలికి తీయుటకును ప్రయత్నించుచుండిరి.
>
> — డా. పీటర్ వాల్కర్

బాసిల్ క్రీ.శ. 374లో రచించిన On the Holy Spirit అనే తన పుస్తకంలో ఇలా రచించాడు:

> మన పితరులు ఏమని చెప్పారో, మేము కూడా అదే చెబుతున్నాము . . . కాని మన పితరుల సంప్రదాయము ఇటువంటిదే అయ్యుండినదనే వాస్తవముపై

> మాత్రమే మేము ఆధారపడుటలేదు; ఏలయనగా వారు కూడా లేఖనముల గ్రహణ శక్తిని అనుసరించారు.

ఆది సంఘం దాని సంప్రదాయికమైన ఉపదేశములను కాపాడుటలో, సిద్ధాంత సంబంధమైన చిన్న చిన్న విషయాలను గూర్చి అంత భయంకరముగా చింతించలేదని మనము పేర్కొనవలెను. వారు ప్రధానమైన, ప్రాథమికమైన నమ్మకములు మరియు అభ్యాసములపై వారి దృష్టిని కేంద్రీకరించారు. వారి రచనల్లో వారు చేసిన వాదోపవాదములు, మరియు వ్రాతపూర్వకమైన వారి విశ్వాస విషయిక నియమములో వారు జాబితాగా చేర్చిన విషయాల నుంచి ఈ సంగతి స్పష్టమవుతుంది.

ఉదాహరణకు, వారు డొసెటిస్టులకు, క్రీస్తు మానవత్వమును ఒప్పుకొననివారికి, వ్యతిరేకంగా రచించారు. వారు జ్ఞోస్తికవాదులకు, పాత నిబంధన దేవుడు చెడ్డవాడనియు, గనుకనే ఆయన సకల విధములైన శారీరక పాపములకు అనుమతినిచ్చాడనియు నమ్మినవారికి, విరోధంగా రచించారు. వారు లేఖనముల యొక్క ప్రాథమికమైన మూల సూత్రములను సవాలు చేసిన ఇతరమైన అనేక అబద్ధ బోధలకు వ్యతిరేకముగా రచించారు.

లేఖనములు మరియు సంఘము యొక్క సాంప్రదాయికమైన ఉపదేశములను గూర్చి చర్చించిన పిదప, అపొస్తలుల విశ్వాస ప్రమాణము సంఘము యొక్క సాంప్రదాయికమైన ఉపదేశములను వ్యక్తిగత విశ్వాసుల నిమిత్తం ఎలా క్రోడీకరించిందో నేర్చుకొనడానికి మనమిప్పుడు సిద్ధంగా ఉన్నాము.

## అపొస్తలుల విశ్వాస ప్రమాణము

మనమింతకు మునుపు చూచినట్టుగా, నూతన క్రైస్తవులు బైబిలు యొక్క మూలాధారమైన ఉపదేశములను విశ్వసించారనే విషయాన్ని రూఢిపరచడానికి అపొస్తలుల విశ్వాస ప్రమాణము విస్తృతంగా వాడబడింది. ఆధునిక సంఘాలు నూతన విశ్వాసులను తరగతులు మరియు బైబిలు అధ్యయనములలో శిష్యులనుగా సిద్ధంచేస్తున్న విధానంలోనే, నూతన విశ్వాసులకు విశ్వాస విషయమైన ప్రాథమికాంశములలో శిక్షణ నియ్యడానికి ఆది సంఘము విశ్వాస ప్రమాణములను ప్రయోగించింది.

అగస్టిన్, క్రీ.శ. 354 నుండి 430 వరకు జీవించి, కీర్తి గడించిన హిప్పో బిషప్, మతదీక్షార్థులు, క్రీస్తునందు విశ్వసించిన మీదట వారి బాప్తిస్మముల కొరకు సిద్ధపడుచుండిన నూతన విశ్వాసులకు ఆయన చేయుచుండిన ఒక ప్రసంగములో విశ్వాస ప్రమాణముల విలువను క్రోడీకరించాడు. ఈ ప్రసంగం సందర్భములో, నైసియ విశ్వాస ప్రమాణమే ఆయన మనస్సులో ఉండింది, కాని ఆయన మాటలు సరిగ్గా తొలి శతాబ్దములోని సంఘాల సకల విధములైన విశ్వాస ప్రమాణముల ఉద్దేశమును మరియు ఉపయోగమును క్రోడీకరిస్తున్నాయి. ఏ సెర్మన్ టు ది కాట్చుమెన్స్: ఆన్ ది క్రీడ్ లో, అగస్టిన్ ఇలా రాస్తున్నాడు:

> మీరు వినిన ఈ మాటలు దైవికమైన లేఖనముల యందంతటను ఆ యా చోట్ల కలవు: కాని అప్పటి నుంచి అవి సేకరింపబడి ఒక్కటిగా తగ్గించబడింది, తద్వారా నిదానంగా నేర్చుకొనువారి జ్ఞాపకశక్తికి యిబ్బంది కలుగదు; ప్రతి ఒక్కడు వాడు నమ్ముతున్న సత్యమును చెప్పగలడు, స్థిరంగా పట్టుకొనియుండగలడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అగస్టిన్ ఇక్కడ సుచిస్తున్నట్టుగా, క్రైస్తవ్యము యొక్క ప్రధాన ఉపదేశాలు లేఖనాలలో అక్కడక్కడ చెల్లాచెదురైయున్నవి. కాబట్టి, లేఖనాల అత్యంత ప్రాధాన్యమైన సిద్ధాంతములను ప్రాచీన సంఘాలు విశ్వాస ప్రమాణములలో క్రోడీకరించాయి. ప్రతి విశ్వాసి — అగస్టిన్ చెబుతున్నట్టు, "నిదానంగా నేర్చుకొనువాడు" సహితం లేదా చదువురానివారు సహితం — రూఢిపరచగలడు మరియు లేఖనముల మూలాధారమైన ఉపదేశాలను స్థిరంగా పట్టుకొనియుండగలడని ఇది ధృడపరచింది.

సహజంగానే, అనేక సంఘాలు విభిన్న విశ్వాస ప్రమాణములను కలిగియుండినందునుబట్టి, విశ్వాసము విషయమై వారు కలిగియుండిన విభిన్న కనీస ప్రమాణములలో కూడా కొంత జ్ఞానముండింది. నూతన విశ్వాసులలో చాలినంత గ్రహింపు ఉండాలని కొన్ని సంఘాలు ఆశించలేదు, అయితే ఇతర సంఘాలు, యథార్థమైన విశ్వాసము కలిగియుండినను పురోభివృద్ధిచెందిన వేదాంత శస్త్ర సంబంధమైన జ్ఞానము కొదువగా నుండిన విశ్వాసులను వేరుగా ప్రత్యేకించారు. తత్ఫలితంగా, ఒకడు ఒక సంఘములో 'విశ్వాసి'యని పిలువబడుటకు యోగ్యుడైయుండవచ్చు కాని ఇతర సంఘాలలో కాదు. ఈ అంతరము దృష్ట్యా, తనను తాను క్రైస్తవ సంఘమని పిలుచుకొను ప్రతి సంఘ సభకు అంగీకారయోగ్యమగు విశ్వాస ప్రమాణము అవసరమైయున్నదను విషయాన్ని ఆది సంఘము గుర్తించింది.

ఈ అవసరమును తీర్చునట్లు అపొస్తలుల విశ్వాస ప్రమాణము ప్రాధాన్యతను సంతరించుకొన్నది. ఆది క్రైస్తవులమని చెప్పుకొనేవారందరి చేత అర్థం చేసికొనబడగల మరియు అర్థం చేసికొనబడవలసియుండిన నమ్మకములను గూర్చిన సంక్షిప్తమైన, ముక్కుసూటైన ప్రకటనయైయుండినది.

> అపొస్తలుల విశ్వాస ప్రమాణము వాస్తవానికి క్రైస్తవుల విశ్వాసము యొక్క ఒక కథనాత్మక సారాంశమైయున్నది. బైబిలులోని ప్రతి ఒక్క మాట దోషరహితమైన మరియు పొరపాటుపడజాలని దేవుని వాక్యమైయున్నదని మనము నమ్ముతున్నప్పటికీ, సువార్త సారము ఏమియున్నదో, ప్రజలు అర్థం చేసికొనగలుగునట్లు మనకొక సారంశము అగత్యమైయున్నదనే వాస్తవమును అది సూచిస్తుంది. అపొస్తలుల విశ్వాస ప్రమాణము సరిగ్గా అదే విషమైన సారంశమైయున్నది. క్రైస్తవ సాంప్రదాయములో నుంచి ఆది సంఘము యొక్క తొలి రోజుల్లోనే ఎంతో శీఘ్రముగా వెలువడింది, విశ్వాసము యొక్క సారమును గూర్చి క్రీస్తు వారికి ప్రత్యక్షపరచిన విషయాల ఆధారముగా అపొస్తలులు చేసిన బోధను స్పష్టంగాను, కొద్దిమాటల్లోను తెలియజెప్పుచుండింది. "నేను నమ్ముతున్నాను." సమస్త సూత్రము ఈ మాటల్లో నుంచే ముందుకు సాగుతుంది. కాబట్టి సువార్తను అందించునట్లు చాలినంత తెలియజెప్పడానికి చెప్పవలసిన దానంతటిని చెప్పడానికి అపొస్తలుల విశ్వాస ప్రమాణము మనకు సహాయకరంగా ఉంటుందనేది ఇచ్చట ముఖ్యమైన విషయమైయున్నది.
>
> — డా. ఆర్. ఆల్బర్ట్ మొహ్లార్, జూ.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క చరిత్రను గూర్చి చెప్పుకున్నాము, గనుక దానికి సంబంధించిన ధృవీకరణములను గూర్చి ఒక పైపై పరిశీలనను సమకూర్చడానికి ఇప్పుడు మనము సిద్ధంగా ఉన్నామని అర్థం. బృహత్ దృశ్యమును గూర్చి క్రైస్తవులు విశ్వసించునది సంఘము యొక్క తొలి శతాబ్దములలో ప్రయోజనకరంగా ఉండినట్టే అది నేడు కూడా అంతే ప్రయోజనకరమైనదై యుండగలదు.

## పైపై పరిశీలన

గతించిన సంవత్సరములలో, అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని విషయాలను దేవశాస్త్ర పండితులు నానా విధాల్లో వర్ణించారు. ఈ పాఠంలో, సుస్థిర విశ్వాస సూత్రములను మనము మూడు కోణాల్లో నేర్చుకుంటాము. మొదటిగా, దేవుని గూర్చినదే అయ్యున్న సిద్ధాంతమును చూద్దాము. రెండవదిగా, సంఘము గూర్చి చెప్పుకుందాము. మరియు మూడవదిగా, రక్షణ అనే అంశమును చూద్దాము. దేవుని గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణములో ఉన్న సిద్ధాంతముతో మొదలుపెడదాము.

### దేవుడు

> దేవుని విషయమైన సిద్ధాంతము క్రైస్తవ దేవశాస్త్రము, క్రైస్తవ విశ్వాసము, క్రైస్తవ అభ్యాసములను గూర్చి మనము చెప్పేదానంతటికి నిరాపేక్షంగా అగత్యమైయున్నది. మనలను మనము, లోకమును, మనలను గూర్చిన అర్థం మరియు ఉద్దేశమును ఎలా అర్థం చేసుకుంటున్నామను విషయానికి సంబంధించినంత మేరకు మనకున్నదంతా, సమస్తము దేవుడు ఎవరైయున్నాడో అనే విషయం వైపే మళ్లుతుంది. ప్రతి క్రైస్తవ సిద్ధాంతము అది రక్షణ, సంఘము, భవిష్యత్తుకు సంబంధించిన కడపటి సంగతులు మొదలగునవి ఏదైనా సరే, ఇదంతా కూడా స్వయంభువుడైన దేవునిలో, త్రియేకుడైయున్న దేవునిలో, వేరుపారి సుస్థిరముగా నున్నది. మన నిరీక్షణ మరియు ఈ జీవితము కొరకైన ఆత్మవిశ్వాసమంతయు, మనము మన రక్షణ మరియు పాపముల క్షమాపణకు సంబంధించి ఆలోచన చేయునదంతా; సమస్తము దానంతటి గూర్చి ప్రణాళిక రూపొందించిన దేవునిలో, తన చిత్తమును మరియు సంకల్పమును నెరవేర్చుకొనిన దేవునిలో మరియు తన ప్రణాళికను నెరవేర్చుకొనడానికి దీనంతటిని సమాప్తము చేయనైయున్న దేవునిలో వేరుపారినదైయున్నది. కాబట్టి సమస్తము దేవుడు ఎవరైయున్నాడని మనము అనుకుంటున్న విషయం వైపే మళ్లుతుంది.
>
> — డా. స్టీఫెన్ వెల్లమ్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అపొస్తలుల విశ్వాస ప్రమాణములో దేవుని సిద్ధాంతమును గూర్చిన రెండు ప్రధాన కోణములున్నవి. మొదటిది, దేవుడు త్రిత్వముగా ఉనికిగలవాడై యున్నాడనే నమ్మకం చుట్టూ ఈ ప్రమాణము నిర్మింపబడియున్నది. రెండవది, అది దేవుని విభిన్న పురుషమూర్తులు అనగా, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మను గూర్చిన ప్రకటనలు చేయుచున్నది. మొదట త్రిత్వమును గూర్చి చూద్దాము.

## త్రిత్వము

అపొస్తలుల విశ్వాస ప్రమాణము మూడు ముఖ్య భాగములుగా, విభజింపబడియున్నదని నీవు గమనిస్తావు, ప్రతి విభాగం "నేను నమ్ముచున్నాను" అనే ప్రకటన మాటలతో మొదలవుతుంది. మొదటి విభాగం తండ్రియైన దేవుని యందలి నమ్మకమును గూర్చి చెబుతుంది. రెండవ విభాగం యేసు క్రీస్తును గూర్చిన, అనగా దేవుని ఏకైక కుమారుడు, మన ప్రభువును గూర్చి చెబుతుంది. చివరిగా, మూడవ విభాగం పరిశుద్ధాత్మతో మనకు గల నమ్మకమును క్రోడీకరిస్తుంది, మరియు ఆయన చురుకైన పరిచర్యల జాబితాను ఇస్తుంది.

విశ్వాస ప్రమాణము యొక్క ప్రాచీన భాషాంతరీకరణములన్నిటిలోను "నేను నమ్ముచున్నాను" అనే మాటలు యేసు క్రీస్తునకు సంబంధించిన సుస్థిర సూత్రమునకు ముందు లేవనే విషయాన్ని మనము సూచింపవలసియున్నది. ఆ మాటల స్థానంలోనే, అనేకులు సామాన్యంగా "మరియు" అనే మాటను వాడుచుందురు, ఈ మాట ఈ సందర్భములో "నేను నమ్ముచున్నాను" అనే మాటలకు గల అదే ఉద్ఘాటనను ప్రదర్శిస్తుంది. ఏది ఏమైనా, అన్ని సందర్భములలోను, దేవుని యొక్క పురుష మూర్తుల ప్రకారమైన విశ్వాస ప్రమాణ విభజన, సంఘము చేత సార్వత్రికముగా గుర్తింపబడినదైయుంటున్నది. ఈ మాటల రూపంలోని కూర్పే త్రిత్వము. అనగా, ఇది దేవుడొక్కడే, మరియు ఈ దేవుడు ముగ్గురు పురుషమూర్తులుగా అనగా తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మగా అస్థిత్వముగలవాడైయున్నాడనే నమ్మకంపై ఆధారపడియుంటుంది.

యేసు తన శిష్యులకు ఈ మహా ఆదేశాన్నిచ్చిన మత్తయి 28:19 వంటి వాక్యభాగాల్లోఇదే మాటల రూపంలోని కూర్పు మనకు కనబడుతుంది:

> **మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి (మత్తయి 28:19).**

ఇచ్చట, అపొస్తలుల విశ్వాస ప్రమాణములో వలెనే, ఈ మూడు నామములు కలిపి మరియు సమాన సంబంధములో పేర్కొనబడుట, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ అను వారు ప్రత్యేకమైన పురుషమూర్తులుగా ఉంటూనే, వారు ఒకే ఒక్క దేవుడైయున్నారనే అంతర్భావమునిస్తుంది.

అంగీకరింపదగినదిగా, అపొస్తలుల విశ్వాస ప్రమాణము "త్రిత్వము" అనే మాటను నిర్దిష్టంగా పేర్కొనడం లేదు, లేదా సంబంధిత వివరాలను ఇచ్చట ఇవ్వలేదు. కాని విశ్వాస ప్రమాణము నమ్మకములకు ఒక సారాంశమై యుండుటకు ఉద్దేశింపబడినదనే విషయాన్ని జ్ఞాపకముంచుకుందాము, విశ్వాసమును గూర్చిన ఒక సమగ్రమైన ప్రకటనగా కాదు. సంఘము యొక్క ప్రార్ధన ప్రకరణములో అది

వాడబడినప్పుడు, దేవునిలోని ఈ ముగ్గురు పురుషమూర్తులను ఈ విధంగా పేర్కొనుట త్రిత్వమును గూర్చిన అంతర్భావమునిస్తుందని సంఘములోని ప్రతి ఒక్కరు ఎరిగియుండిరి.

త్రిత్వము అనే పదము యొక్క అర్థాన్ని ప్రతి క్రైస్తవుడు సంపూర్ణంగా అర్థంచేసికొనడు, గనుక మనము దీనిని వివరించడానికి ఓపికతో ఆగిపోవలెను. త్రిత్వము సర్వసామాన్యంగా ఈ క్రింది విధముగా ప్రకటింపబడుతుంది:

దేవుడు ముగ్గురు పురుషమూర్తులైయున్నారు, కాని సారములో ఒక్కడే.

'పురుషమూర్తి" అనే పదమును మేము ఒక ప్రత్యేకమైన స్వయంచైతన్యముగల వ్యక్తిగతమైన మూర్తిమత్వము అనే అర్థముతో ప్రయోగిస్తాము. 'సారము' అనే పదము చేత మేము దేవుని ప్రాథమిక స్వభావమును లేక ఆయన కలిగియున్న అభౌతిక పదార్థమును మేము సూచిస్తున్నాము.

సహజంగా, త్రిత్వము గూర్చిన మనోగతమును మానవులు అర్థం చేసికోడానికి చాలా కష్టమవుతుంది. దేవుని ఉనికి మరియు స్వభావము మన అనుభవ పరిధికి ఆవల అత్యధికంగా అధిగమించినవైయుంటున్నవి గనుక ఆయనను గూర్చి మనము సూత్రీకరించుకొనడానికి మనకు కష్టంగా ఉంటున్నది. అలా అయినప్పటికీ, త్రిత్వము అత్యంత ప్రాముఖ్యమైన విలక్షణముతో కూడిన క్రైస్తవ్య నమ్మకములలో ఒకటైయున్నది. కాని ఇంతటి జటిలమైన సిద్ధాంతము క్రైస్తవ దేవశాస్త్రములో ఇంతటి ముఖ్యమైన మూలరాయిగా ఎలా అయ్యింది?

> అవును, నీవు బైబిలంతటిని సర్వస్వమైన విధంగా చదివినప్పుడు త్రిత్వమును నీవు అర్థంచేసికోగలవు. వారి ప్రత్యేకమైన మూర్తిమత్వములలో తండ్రి స్పష్టంగా దేవుడైయున్నాడు, కుమారుడు స్పష్టంగా దేవుడైయున్నాడు మరియు పరిశుద్ధాత్మ స్పష్టంగా దేవుడైయున్నాడు. కాబట్టి లేఖనముల బోధను త్రిత్వమనెడు సిద్ధాంతముతో సమగ్రముగా సంయోగము చేయాల్సిన ఒక అవసరత ఏర్పడుతుంది.
>
> — డా. కే. ఎరిక్ థోయెన్స్

> కాబట్టి త్రిత్వ సిద్ధాంతము క్రైస్తవ దేవశాస్త్రమునకు ఒక మూలరాయి అవుతుండగా, ప్రాథమికంగా అది బైబిలు సంబంధమైన సిద్ధాంతమై యున్నందునుబట్టి నేను దానిని అంగీకరిస్తున్నాను. మనము దీనిని అర్థం చేసుకొనుటలో బహుజాగ్రత్తపరులమైయుండాలి ఎందుకనగా త్రిత్వము అనే పదము అక్షరాలా లేఖనములలో లేదు, కాని దాని భావమున్నది. గనుక బైబిలు సంబంధమైన బోధ మొత్తమంతా, దేవుడు ఎవరైయున్నాడో అనే విషయం గూర్చి లేఖనములు మనకు తెలియజేయుచున్నదంతా — అనగా ఆయన ఒక్కడే అయ్యున్నాడు, తండ్రి దేవుడైయున్నాడు, కుమారుడు దేవుడైయున్నాడు, మరియు పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడు — వారి మొత్తంగా, బైబిలు చెప్పుచున్నదానితో, ఒక చోట ఉంచబడినప్పుడు, దేవుడు పురుషమూర్తుల త్రిత్వమైయున్నాడు అనే తుది

**ఆలోచన వెలువడుతుంది లేదా అధికారపూర్వకమైన ఆధారంగా ఉపయోగపడుతుంది.**

— డా. రాబర్ట్ జి. లిస్టర్

కాబట్టి, దేవుడు ఒకే సారముగలవాడైయున్నాడని మేము చెప్పునప్పుడు, దేవుడొక్కడే ఉన్నాడనే బైబిలు సత్యమును మేము సమర్థిస్తాము. గనుక ముగ్గురు వేర్వేరు పురుషమూర్తులందరు ఒకే దేవుడు ఎలా అయ్యుండగలడో వివరించడానికి మేము ప్రయత్నిస్తున్నాము. ఈ ముగ్గురు పురుషమూర్తులలో ప్రతి ఒక్కరు మిగిలిన ఇరువురితో మొత్తమంతటిని సమిష్టిగా పంచుకొను అస్తిత్వము, కుమారునికి మరియు పరిశుద్ధాత్మకు ఎంత మేరకు చెందియున్నదో అంతే మేరకు తండ్రికిని చెందియున్నదని ఆ విషయాన్ని సూచించడానికి మేము 'సారము' అనే పదాన్ని వాడుతున్నాము.

దేవుడు ముగ్గురు పురుషమూర్తులుగా ఉనికిగలవాడైయుంటున్నాడని మేము చెబుతున్నప్పుడు, తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ ఒకరి నుంచి మరొకరు ప్రత్యేకమైనవారైయున్నారనే బైబిలు సంబంధమైన సత్యమును మేము సమర్థిస్తున్నాము. వారు ఒకరితో మరొకరు సంభాషించుకొనుచుండు, ఒకరి యెడల మరొకరు పరస్పర ప్రభావం ప్రదర్శించుచుండు, ఒకరితో మరొకరు సన్నిహిత సంబంధము కలిగియుండు వేర్వేరు వ్యక్తులైయున్నారు.

అనేక విధాల్లో, త్రిత్వమును గూర్చి మనోగతము ఒక గొప్ప మర్మమైయున్నది. కాని అది మన అసాధారణమైన దేవుని స్వభావము గూర్చి బైబిలు బోధిస్తున్న అనేక విషయాల యొక్క ఒక ఖచ్చితమైన సారాంశమైయున్నది.

త్రిత్వము గూర్చిన ఆలోచన అనేక హేతువులనుబట్టి క్రైస్తవ దేవశాస్త్రమునకు అత్యంత కీలకమైనదైయున్నది. ఉదాహరణకు, యేసు దేవుడైయున్నాడు, మరియు యేసు కేవలము మారువేషము ధరించిన దేవుడు కాడనే మన నమ్మకమును అది సమర్థిస్తుంది. మనము ముగ్గురు పురుషమూర్తులను: తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మను ఆరాధిస్తూ, ముగ్గురికిని ప్రార్థన చేయుచున్నప్పటికిని, ఒకే దేవుని ఆరాధిస్తూ, దేవుడొక్కడే అను సిద్ధాంతమును ఎందుకు ధృవీకరిస్తున్నామో అనే విషయాన్ని కూడా అది వివరిస్తుంది. దీనిని మించి, దేవుని పురుషమూర్తులందరికి మనము సరైన గౌరవమును ఇచ్చునట్లు అది మనకు సహాయకరముగా ఉంటున్నది. దేవుని పురుషమూర్తులలో అది ఎవరి సన్నిధి మరియు సహాయము అయినప్పటికీ, అది దేవుని సన్నిధే, సహాయమే అనే తెలివితో అది మనకు ఆదరణను కలుగజేస్తుంది. వాస్తవానికి, త్రిత్వమునందలి నమ్మకము, అది లేని క్రైస్తవ్యము గూర్చి ఊహించడానికి కష్టమగు ఇతరమైన అనేక క్రైస్తవ ఆలోచనలకు ఎంతో ముఖ్యమైన మూలాధారమైనదైయున్నది.

అపొస్తలుల విశ్వాస ప్రమాణములో గల త్రిత్వమునకు సంబంధించిన దేవుని గూర్చిన సిద్ధాంతమును చూసిన తరువాత, ఒకరి నుంచి మరొకరు విలక్షణముగానున్న దేవుని వేర్వేరు పురుషమూర్తుల విషయమై అది తెలియజెప్పుచున్న ప్రకటనలను గూర్చి యోచించడానికి మనమిప్పుడు సంసిద్ధులమైయుంటున్నాము.

## పురుష మూర్తులు

తండ్రికి సంబంధించినంత వరకు, విశ్వాస ప్రమాణము, ఆయన సర్వశక్తిమంతుడైయున్నాడను గుణగుణమును ఆయనకు ఆపాదించుచున్నది, మరియు ఆయన భూమ్యాకాశములను సృజించినవాడనే చారిత్రాత్మకమైన వాస్తవమును పేర్కొనుచున్నది. నిశ్చయంగా ఆయన యొక్క అనంతమైన శక్తి మరియు సార్వభౌమత్వము కంటే ఎంతో ఎక్కువైన గుణగుణములను దేవుడు కలిగియున్నాడు, మరియు లోకమును సృజించుటకంటే ఎక్కువ ఆశ్చర్యజనకమైన క్రియలు ఆయన చేసియున్నాడు. కొన్ని ప్రాముఖ్యమైన అవగాహనల చొప్పున, విశ్వాస ప్రమాణములోని తండ్రి యొక్క వర్ణన సార్వభౌముడైన, దైవికమైన సృష్టికర్తలో గల వాటి నమ్మకములను కూడా వ్యక్తముచేయు ఇతర మతముల నుంచి క్రైస్తవ్యమునైనా వేరుపరచలేదు. కాని తండ్రిని గూర్చిన ఒకని నమ్మకములు క్రైస్తవ్యమునకు అనుగుణ్యముగానున్నవని ప్రదర్శించడానికి ఈ ప్రకటనలు చాలినవైయున్నవనే అనుభూతి ఆది సంఘం కలిగియుండినది. మరియు దాని చుట్టూ ఉండిన మతముల నుంచి క్రైస్తవ్యమును వేర్పరచడానికి వారు విశ్వాస ప్రమాణములోని ఇతర ప్రకటనలపై ఆధారపడ్డారు.

ఉదాహరణకు, విశ్వాస ప్రమాణము కుమారుడైనవాని గూర్చి, అనగా యేసు క్రీస్తును గూర్చి ఎక్కువగా తెలియజెప్పుతుంది. ఆయన గుణగుణములలో దేనినైనను అది వర్ణింపకపోయిన్నప్పటికీ, అది ఆయన యొక్క ఇహలోక జీవితము మరియు పరిచర్య గూర్చి వివిధమైన వివరములను — సంఘమునకు వెలుపలనున్నవారి చేత ఒప్పుకొనబడని వివరములను — పేర్కొనుచున్నది.

యేసు నరావతారమెత్తుట, ఒక మానవ శిశువుగా ఈ పుడమిలో జన్మించుట, మరియు యథార్థమైన మానవ జీవితమును జీవించుట గూర్చి విశ్వాస ప్రమాణము పేర్కొనుచున్నది. మరియు ఆయన శ్రమలు, మరణము, పాతిపెట్టబడుట, పునరుత్థానము మరియు పరలోకమునకు ఆరోహణమై వెళ్లిన విషయాలను గూర్చి మాటలాడుచున్నది. ఇవన్నియు సంభవించిన నాటి నుంచి ప్రాథమికమైన ఈ వాస్తవములను అవిశ్వాసులు ఒప్పుకొనలేదని మనకు లేఖనములు తెలియజెప్పుచున్నవి.

ఈనాడు సహితం, అనేక మంది ఉదారవాద చరిత్రకారులు మరియు వేదాంతశాస్త్ర విద్వాంసులు ఈ వాస్తవములను ఒప్పుకొనడం లేదు, అనేక విభిన్న క్రైస్తవ పూజలు చేయువారు మరియు అబద్ధ మతములకు చెందినవారిలో అనేకులు కూడా ఒప్పుకొనడం లేదు. ఉదాహరణకు యేసు దేవుని ప్రవక్తలలో ఒక నిజమైన ప్రవక్తయైయుండెనని ఇస్లాం మతము రూఢిపరచుచున్నది. కాని ఆయన ఎన్నడును సిలువవేయబడలేదు లేదా పునరుత్థానుడుకాలేదనే అది పట్టుబట్టుచున్నది, మరియు ఆయన దేవత్వమును అది నిరాకరించుచున్నది.

చివరిగా, విశ్వాస ప్రమాణము, దుర్మార్గులను దండిస్తూ, విశ్వాసులకు నిత్యమైన, ధన్యకరమైన జీవమును అనుగ్రహిస్తూ, అంత్యదినాన ఆయన సకల మానవులకు తీర్పు తీర్చు న్యాయాధిపతిగా యేసు వహించు పాత్రను పేర్కొనుచున్నది.

పరిశుద్ధాత్మను గూర్చి, కన్యయైన మరియ యేసును గర్భమున దాల్చునట్లు చేసాడని విశ్వాస ప్రమాణము చెబుతుంది. ఇదియేగాక, దేవునిలోని ఒక విశిష్టమైన వ్యక్తిగా ఆయనకు గల ఉనికిని అది సామాన్యముగా ధృవీకరిస్తున్నది. ఏది ఏమైనా, విశ్వాస ప్రమాణము పరిశుద్ధాత్మకును సంఘమునకును, మరియు మన ప్రస్తుత మరియు భవిష్యత్ రక్షణానుభవముతోను తిరుగులేని విధంగా సంబంధమును కలుపుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దైవత్వములోని ప్రతి ఒక్క పురుషమూర్తిని గూర్చి భవిష్యత్తులో మనము నేర్చుకొననైయున్న పాఠములలో మేము మరింత వివరంగా మీకు తెలియజేస్తాము. గనుక త్రిత్వసిద్ధాంతమును రూఢిపరచుటను గూర్చి మాత్రమే కాదు, కాని త్రిత్వములోని ప్రతి ఒక్క పురుషమూర్తి విషయమై క్రైస్తవ విశ్వాసమునకు అతి ప్రధానమైయున్న విధానాలలో చెప్పడం గూర్చి కూడా విశ్వాస ప్రమాణము సందర్భశుద్ధిగలదైయున్నదని మనము ప్రస్తుతానికి సామాన్యంగా చెప్పుకుందాము. దీనిలోని ప్రకటనలు సుదీర్ఘమైనవి కానివైయుండగా, చరిత్ర ప్రసిద్ధమైన క్రైస్తవ విశ్వాసమును రూఢిపరచుకొనువారిని దానిని రూఢిపరచుకొననివారి నుంచి వేరుపరచడానికి దేవుడు మరియు ఆయనలోని పురుషమూర్తులను గూర్చి విశ్వాస ప్రమాణము చాలినంతగా చెప్పుచున్నది.

దేవుని సూచించు సిద్ధాంతపరమైన ప్రకటనలను మేము పేర్కొన్నాము గనుక, ఇప్పుడు సంఘమును గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణము తెలియజెప్పు విధానమును చూద్దాము.

## సంఘము

అపొస్తలుల విశ్వాస ప్రమాణము సంఘమును రెండు పదజాలములలో వర్ణిస్తుంది. మొదటిది, సంఘము పరిశుద్ధ సార్వత్రిక సంఘమైయున్నదని పిలువబడుతుంది. రెండవది, పరిశుద్ధుల సహవాసమైయున్నదానిగా సంఘము వర్ణింపబడుతుంది. ఈ పదజాలములకు అనేకమైన విభిన్న విధానాలలో అర్థవివరణ చెప్పబడుతుంది, గనుక మేము వీటిని గూర్చి తరువాత పాఠములలో మరి ఎక్కువ వివరంగా తెలియజెప్పుదము.

ప్రస్తుతానికి, పరిశుద్ధ సార్వత్రిక సంఘము అనే పదజాలము రోమన్ కాథలిక్ సంఘమును సూచించుట లేదు కాని అది కలిగియున్న సకల భాగములతోపాటు ప్రపంచమందంతటను గల సంఘమును ప్రస్తావించుచున్నదనే విషయాన్ని మాత్రం సామాన్యంగా సుచిస్తున్నాము.

అలా అయినప్పటికిని, సంఘము ఏ రూపములో ఉన్నప్పటికీ దానియందు విశ్వసించుట గూర్చి ఆలోచన చేయడమనేది అనేక మంది ప్రొటెస్టెంటు క్రైస్తవులకు ఒక వింతైన విషయముగా అగుపించవచ్చు. గనుక, ". . . సంఘమును నేను నమ్ముచున్నాను" అని విశ్వాస ప్రమాణము చెబుతున్నప్పుడు, మనము మన విశ్వాసమును సంఘములో ఉంచుతున్నామనేది దాని అర్థం కాదనే విషయాన్ని వివరించడం సహాయకరంగా ఉండవచ్చు. విశేషంగా, సంఘము పరిశుద్ధమైనది, లేక పరిశుద్ధపరచబడినది, అది సార్వత్రికమైనదనే నమ్మకమును మనము ధృడపరచుకుంటున్నామనేది దాని అర్థమైయున్నది.

మరియు పరిశుద్ధుల, అనగా, విశ్వాసుల సహవాసమున్నదనే నమ్మకమును మనము ధృడపరచుకుంటాము. ఇట్టి అవగాహనల ఆధారంగానే సంఘము యొక్క ప్రాముఖ్యతను గూర్చి చరిత్ర ప్రసిద్ధమైన క్రైస్తవ్యము పట్టువిడువకయుండింది.

ఈ పాఠములో, అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని సుస్థిరమైన సూత్రములకు అతి ప్రాధాన్యమైనవైయుండి సంఘమునకు సంబంధించిన కేవలము రెండు కోణములపై మేము మా దృష్టిని కేంద్రీకరిస్తున్నాము. ఒక ప్రక్క సంఘములో పాల్గొనుటను గూర్చి చూద్దాము. మరొక ప్రక్క సంఘము చేపట్టు సిద్ధాంతపరమైన పదిలమును గూర్చి యోచించుదాము. సంఘములో పాల్గొనుటతో మొదలుపెట్టుదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## పాల్గొనుట

"పరిశుద్ధ . . . సంఘమును నేను నమ్ముచున్నాను" అని విశ్వాస ప్రమాణము చెప్పుచున్నప్పుడు, సంఘములో పాల్గొనుటకుగల ప్రాముఖ్యతను అది నొక్కివక్కాణిస్తుంది. సహజంగానే, క్రైస్తవ సంఘ చరిత్రలో, దేవునిని తమ తండ్రిగాను, యేసును వారి ప్రభువుగాను, మరియు పరిశుద్ధాత్మను వారి ఉత్తరవాదిగాను కలిగియుండవలెనని ఆశించినవారు అనేకులుండిరి, కాని వారు కంటికి కనబడు సంఘములో, ఒక్క చోట సమావేశమగుచుండిన దేవుని ప్రజలలో, భాగమైయుండవలెనని ఆశించలేదు. హెబ్రీ. 10:24-25లో మనము ఈ విధంగా చదువుతున్నాము:

> కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక . . . యుందము (హెబ్రీ. 10:24-25).

మొదటి శతాబ్దములో సహితం, క్రైస్తవులమని చెప్పుకొనుచుండిన కొందరు విశ్వాసులు ఆరాధించడానికి, ఉపదేశించడానికి మరియు సహవాసించడానికి సమావేశమగుటకై అనుకూలంగా నుండు సంఘము నుంచి దూరంగా తప్పుకొనవలెనని ఆశించారు. కాని క్రైస్తవులకు సంఘము ప్రాముఖ్యమైనది మరియు అది ఆవశ్యకమైయున్నదనియు లేఖనములు బోధించుచున్నవి.

సహజంగానే, మొట్టమొదట్లో అపొస్తలుల విశ్వాస ప్రమాణమును వాడుకున్నవారు ఇలా ఉండలేదు. పైపెచ్చు, విశ్వాస ప్రమాణము సంఘ ఆరాధనలలో ప్రత్యేకంగా ప్రయోగింపబడింది. మరియు బాప్తిస్మము కొరకు సంఘమునకు వచ్చినవారి చేత అది రూఢిపరచుకొనబడింది. వారు సంఘ సభ్యత్వములో చేరాలని వచ్చారు, సంఘ సమావేశాలలో కలిసిపోవాలని వచ్చారు. మనము అనుసరించాలని విశ్వాస ప్రమాణము మన ముందుంచుచున్న మాదిరి ఇదే.

అలా అయినప్పటికిని, నేటి ఆధునిక ప్రపంచములో సంఘమునకు దూరంగా ఉంటున్న క్రైస్తవులను మనము యింకను ఎదుర్కొనుచునేయున్నాము. బహుశా వ్యవస్థీకరింపబడిన మతమును వారు ఇష్టపడకపోవడమనేది ఇందుకు కారణమైయుండవచ్చు. లేదా వారి పట్ల ఇతర క్రైస్తవులు సరిగా ప్రవర్తించియుండకపోవచ్చు. లేదా బహుశా క్రైస్తవ పుస్తకాలను చదువుకొనడం, దూరదర్శినిలో ప్రసారమయ్యే క్రైస్తవ కార్యక్రమములను చూడటం, మరియు క్రైస్తవ వెబ్సైటులను వాడుకుంటే చాలునని వారు అనుకుంటుండవచ్చు.

కాని క్రైస్తవులు ఒక వాస్తవమైన, భౌతికమైన సమాజముగా రూపొందవలెననేది బైబిలు బోధయైయున్నది, మరియు ఈ సమాజము ప్రతి విశ్వాసికి చాలా చాలా ముఖ్యమైనదైయున్నదని అది పట్టుబట్టుచున్నది. క్రైస్తవులు క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ద్వారా ఒకరితో నొకరు ఆత్మసంబంధమైన సహవాసము కలిగియుందురనేది నిజమైనప్పటికీ, అది ఆత్మసంబంధమైన సహవాసమునకే పరిమితము చేయబడకూడనిదైయున్నది. విశేషంగా, మన సమాజము ఒక కుటుంబము వలె లేక పొరుగువారి వలె ఉండాలి. అది ఒకరితో నొకరు, ముఖాముఖిగా పరస్పర ప్రభావం ప్రదర్శించువారుగలదైయుండాలి.

సంఘములో పాల్గొనుటను గూర్చిన ప్రాముఖ్యతను మనస్సులో ఉంచుకొని, సంఘము చేత మరియు సంఘము లోపలే ఉండాల్సిన సిద్ధాంతపరమైన పదిలమును గూర్చి ఇప్పుడు చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## పదిలపరచుట

> తొలి రోజుల్లో నుంచి కూడా, సంఘములో విశ్వాస ప్రమాణములను మరియు పాపపుటొప్పుకోలులను క్రమప్రకారంగా వల్లించడం, ఒప్పుకొనడం మరియు కంఠస్థం చేయడం వంటివి చాలా, చాలా ప్రాముఖ్యమైన పాత్రగా, మరి ముఖ్యంగా మొదటి శతాబ్దమునాటి ప్రపంచం వంటి సమాజములలోను మరియు సగటు అక్షరాస్యత చాలా, చాలా తక్కువ స్థాయిలో ఉండిన ఆది క్రైస్తవ్యమునకు ఆవలను ప్రయోజనపడుచుండినవి. కాబట్టి చాలా తక్కువ మంది చదువగలిగారు మరియు చదువగలిగినవారిలో కూడా, ఎప్పుడైనాగాని చాలా తక్కువ మందికి వారి సొంత బైబిలుండింది. గనుక ఆరాధన సమయాలలోని ఈ విశ్వాస ప్రమాణముల క్రమప్రకారమైన బహిరంగ ఒప్పుకోలులు మరొక పర్యాయం కోరదగిన పరిమాణములను లేదా విశ్వాస విషయికమైన నియమము లేక లేఖనములు ఒక్కటిగా కలుపబడుటకు అవసరమైన సరైన అవగాహన కొరకు ప్రభావితము చేయు పఠనము అని మనము పిలుచుకొనగల దానిని సమకూర్చుటలో చాలా ప్రాముఖ్యమైన పాత్రను పోషించుటకు పనికివచ్చాయి.
>
> — డా. జోనతాన్ పెన్నింగ్టన్

మేము పేర్కొన్న విధంగా మనము విశ్వాస విషయమైన నియమముల గూర్చి చెప్పుకొనునప్పుడు, సంఘము పొరపాటుపడజాలనిది కాదు. మరియు మన స్థానిక సంఘము ఉపదేశించు దేనినైనను మనము నమ్మవలెనని అపొస్తలుల విశ్వాస ప్రమాణము మనలను ప్రోత్సహించుట లేదు. విశేషంగా, తన సంఘము సువార్తను మరియు ఇతర సత్యములను కాపాడుచు, ప్రచురము చేయవలెనని క్రీస్తు దానిని కొంత మేరకు నియమించాడనే వాస్తవమును అది ధృవపరచుచున్నది.

యూదా, యేసు సహోదరుడు, తన పత్రికలోని 3-4 వచనములలో సంఘము యొక్క ప్రేషణము గూర్చి వ్రాసిన మాటలు మరొక సారి వినండి:

> ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడనై ప్రయత్నపడుచుండగా,పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసివచ్చెను. ఏలయనగా, కొందరు రహస్యముగా జొరబడియున్నారు. వారు భక్తిహీనులై మన దేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగపరచుచు, మన అద్వితీయ నాధుడును ప్రభువునైన యేసు క్రీస్తును విసర్జించుచున్నారు; ఈ తీర్పుపొందుటకు వారు పూర్వమందే సూచింపబడినవారు (యూదా 3-4 వచనములు).

యూదా చెప్పుచున్న దాని ప్రకారం, విశ్వాస విషయములో పోటీపడవలెను, అబద్ధ బోధలను మరియు అభ్యాసములను ప్రోత్సహించువారికి విరోధముగా దానికి అప్పగింపబడిన సత్యములను మరియు నమ్మకములను కాపాడవలెననేది సంఘము చేపట్టవలసిన పాక్షిక పనైయున్నది.

ఇప్పటికీ, నేటి సంఘములోని ఆ యా భాగాలలో అనేక అబద్ధ బోధలున్నాయనే విషయం మనలో అనేకులకు స్పష్టమైయుండాలి. మరియు అనేకమైన పాపిష్టి పనులు కూడా అలవాటుగా అభ్యసింపబడుచున్నవి. అట్లయినప్పటికిని, దేవుడు ఎన్నడును సంఘమునకు నియమింపబడిన పనిని వెనుకతీయలేదు, లేదా యథార్థమైన సిద్ధాంతమును కాపాడు బాధ్యతను ఇతరమైన ఏ గుంపైనను లేదా వ్యక్తియైనను చేపట్టవచ్చునని ఘోషింపలేదు. సత్యమును కాపాడుట నేడు సహితం సంఘము యొక్క కర్తవ్యమైయున్నది.

మరియు సంఘము దాని పని అది చేయడానికి యింకా ప్రయత్నిస్తూనే ఉన్నది. కొన్ని పర్యాయములు మనము ఇతరుల కంటే ఉత్తమముగా పనులు చేస్తాము. మన దేవశాస్త్రము కొంత లేఖనముల పట్ల విశ్వసనీయమైనదైయుంటున్నది, కాని దాని ఇతర భాగములు కూడా మెరుగుపరచుకొనబడవలసియున్నది, లేదా అవసరమైతే మొత్తానికే మార్చుకొనబడవలసియున్నది. ఈ పరిస్థితి ఎల్లప్పుడు ఉంటుంది. కాని ఈ పాఠములోని మన ఉద్దేశముల కొరకు, మేము చెప్పదలచుచున్న విషయం ఇది: మనము మానివేయజాలము. సిద్ధాంతమును సంఘములో పదిలపరచుటకు మనము ప్రయత్నించుచునే యుండవలెను. ఈ పిలుపును మనము చేజారవిడిచిపెట్టినయెడల, చరిత్ర ప్రసిద్ధమైన క్రైస్తవ విశ్వాసములోని, "పరిశుద్ధ . . . సంఘమును నమ్ముచున్నాను" అనే అతి ప్రధానమైన సూత్రమును మనము ఒప్పుకొననివారమవుదుము.

దేవుడు మరియు సంఘమునకు సంబంధించిన విశ్వాస విషయమైన సూత్రములను మనము నేర్చుకున్నాము గనుక, ఇప్పుడు మనము మూడవ వర్గమునకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాము:అపొస్తలుల విశ్వాస ప్రమాణములో నివేదింపబడిన రక్షణ గూర్చిన ప్రకటనలు.

## రక్షణ

> అపొస్తలుల విశ్వాస ప్రమాణము ముగియుచుండు సందర్భములో రక్షణ గూర్చినది ఎంతో వివరమున్నది. ఈ వివరములు దానిలో మరొక చోట గాక ముగింపులో ఎందుకు ఉన్నాయో అని కొందరు ఆశ్చర్యపడ్డారు. సహజముగానే, విశ్వాస ప్రమాణమే సంబంధితకారణాన్ని మనకు నిజముగా చప్పడం లేదు. కాని, నీవు దానిని పరిశీలనగా చూచినట్లయితే, అది నాకు అగుపించుచున్నట్టుగా, ఈ విశ్వాస ప్రమాణము దేవత్వమును: తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మను, స్థాపింపవలెనని కోరుచున్నది. రక్షణానుభవ ప్రవాహము దేవత్వములో నుంచి ప్రవహించాలి, ఏ విధమైన మానవ నిర్మాణము లేదా విధానము నుంచి కాదని ధృడపరచగోరుచున్నది. తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, మరియు పరిశుద్ధాత్మయైన దేవుడు ఎవరై యున్నారో తెలిసికొని, మన పాపములను మనము ఒప్పుకున్నట్లయితే మనము రక్షింపబడగలమనే ఆహ్వానము మరియు వాగ్దానమునకు అది మనలను నడిపిస్తుంది. కాబట్టి మనము దేవునితో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కలిగియుండు సంబంధము యొక్క ఫలము త్రిత్వములో దేవుడు ఎవరైయున్నారో అనే వేరు నుంచి ఫలిస్తుందని చూపించడానికే ఈ ప్రకటనలు ముగింపులో ఉన్నాయని నేను అనుకుంటున్నాను.
>
> — డా. స్టీవ్ హార్పర్

విశ్వాస ప్రమాణములోని చివరి మూడు సుస్థిర సూత్రములు రక్షణ కోణాన్ని వర్ణిస్తున్నాయి. మరి నిర్దిష్టంగా, అవి పాపముల క్షమాపణను, శరీర పునరుత్థానమును, మరియు నిత్య జీవమును పేర్కొనుచున్నవి. సాంప్రదాయికమైన క్రమానుబద్ధమైన దేవశాస్త్రములో, పునరుత్థానము మరియు నిత్యజీవము కూడా యుగాంత శాస్త్రం, కడపటి సంగతుల సిద్ధాంతమనే శీర్షిక క్రింద చర్చింపబడుచుండును. కాని సరళత నిమిత్తము, మేము వాటిని రక్షణ అనే శీర్షిక క్రిందనే చర్చింపగోరుచున్నాము.

యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తార్థమైన కార్యము ద్వారా కలుగు పాపముల క్షమాపణలో క్రైస్తవులందరు విశ్వసిస్తున్నారు. మనము మన పాపములను ఒప్పుకొని మారుమనస్సునొందినట్లయితే, వాటినిబట్టి దేవుడు మనలను నరకములో యాతనను అనుభవింపనీయడని మనము నమ్ముచున్నాము. మరియు అపొస్తలుల విశ్వాస ప్రమాణము సూచించుచున్నట్లు, ఇది దాని తొలి రోజుల్లో నుంచే సంఘము యొక్క నమ్మకమైయున్నది. వారి పాపములు క్షమింపబడినవారందరు యేసు క్రీస్తు ద్వారా ప్రాప్తించు నిత్య జీవముతో దీవింపబడినారని బోధించు లేఖనములు మనకందరికీ తెలిసినవే. ఉదాహరణకు యోహాను 3:16-18 మనలను ఈ క్రింది మాటలతో ప్రోత్సహించుచున్నది:

> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. . . ఆయనయందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు (యోహాను 3:16-18).

నిత్య జీవము ప్రతి విశ్వాసికి చెందియున్నది. కొన్ని విధాల్లో, మనము విశ్వసించిన క్షణముననే నిత్య జీవము మనకు ప్రాప్తిస్తుంది, ఎందుచేతననగా మన ఆత్మలు నూతన జీవము అనుగ్రహింపబడియున్నవి గనుక అవి ఎన్నటికిని మరణించవు.

కాని విశ్వాస ప్రమాణము చేత రూఢిపరచబడుచున్న నిత్య జీవము యొక్క స్వభావము కొన్ని పర్యాయాలు ఆధునిక క్రైస్తవులకు ఆశ్చర్యాన్ని కలుగజేస్తుంది. నిర్దిష్టంగా, విశ్వాస ప్రమాణము శరీర పునరుత్థానమును గూర్చి చెప్పుచున్నది. కొన్ని పర్యాయాలు, విశ్వాస ప్రమాణము యేసు పునరుత్థానమును ప్రస్తావించుచున్నదని అనుకుంటూ క్రైస్తవులు పొరపాటు చేయుచున్నారు. కాని అది కాదు విషయం. యేసు పునరుత్థానము విశ్వాస ప్రమాణంలో "మూడవ దినమున చనిపోయినవారిలో నుండి తిరిగి లేచి" అనే మాటలలో అంతకు మునుపే పేర్కొనబడియున్నది. విశ్వాస ప్రమాణములోని ఈ సూత్రము పునరావృతమగుటలేదు. దానికి బదులుగా, విశ్వాస ప్రమాణము మృతుల పునరుత్థానమును గూర్చి మాటలాడునప్పుడు, మృతిచెందినవారందరును తీర్పు దినాన తిరిగిలేతురనియు, దేహంలేని ఆత్మలుగా కాదు, కాని భౌతిక, శరీరములుగల జీవులుగా, వారి వారి నిత్య గమ్యస్థానములకు వెళ్లుదురనే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

బైబిలు సంబంధమైన బోధను అది సూచించుచున్నది. ఇది లేఖనముల నిలకడైన బోధయైయున్నది, అది సంఘములో వేలాది సంవత్సరముల తరబడి విశ్వాస విషయమైన సుస్థిర సూత్రమైయుంటున్నది.

యేసు యోహాను 5:28-29లో బోధించినట్టుగా:

> ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవపునరుత్థానమునకును, కీడుచేసినవారు తీర్పు పునరుత్థానమునాకును బయటకి వచ్చెదరు (యోహాను 5:28-29).

రక్షణ గూర్చిన విశ్వాస ప్రమాణము యొక్క ప్రకటనలు లేఖనములలో స్పష్టముగా బోధింపబడియున్నవి మరియు ఎల్లప్పుడు బైబిలు సంబంధమైన సంఘముల చేత అవి గుండెకు హత్తుకొనబడుచున్నవి. అలా అయినప్పటికీ, వారు క్రీస్తును వెంబడిస్తున్నారని స్వాధికారంతో చెప్పుకొనెడి అనేక మంది ఆధునిక క్రైస్తవులు ఈ మౌలిక, మూలాధారమైన ఉపదేశాలను తృణీకరిస్తున్నారు. మన పాపములకు దేవుడు మనలనే జవాబుదారులనుగా పరిగణించుననే విషయాన్ని ఒప్పుకొనని కొందరున్నారు, మరియు క్షమాపణ అవసరమే లేదని కంకణం కట్టుకున్నట్టుగా పట్టువిడువక చెప్పుచుండెడివారున్నారు. ఉన్నదంతా ఈ ఒక్క జీవితమే, గనుక "నిత్య" అని పిలువబడే జీవము ఇహలోకమందలి మన కాలమునకు మన భౌతిక శరీరములలో పరిమితమైనదని బోధించెడి అవిశ్వాసులు మన సంఘాలలో ఉన్నారు. మనము పరలోకములో దేహంలేని ఆత్మలుగా నిత్యత్వమును గడుపుదుమనే తప్పుడు నమ్మకంగలవారు అనేకులున్నారు. ఇటువంటి కారణాలనుబట్టి అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని సుస్థిర సూత్రములు సంఘమునకు తొలి శతాబ్దములలో ఎంత ప్రాముఖ్యమైనవి మరియు వొంతనగలవై యుండినవో, నేడు సహితం అంతే ప్రాముఖ్యమైనవి మరియు వొంతనగలవైయున్నవి.

సారాంశముగా చెప్పుకుంటే, అపొస్తలుల విశ్వాస ప్రమాణము దేవుడు, సంఘము మరియు రక్షణ గూర్చిన సిద్ధాంతములపై దాని దృష్టిని కేంద్రీకరించుచున్నది. ఈ పరంపరలోని ఇతర పాఠములలో, ఈ భావములలో ప్రతి ఒక్క దానిని మనము యింకా ఎక్కువ లోతుగా అన్వేషిస్తాము. కాని ప్రస్తుతానికి, మనము బృహత్ దృశ్యమును: అనగా, పేర్కొనబడిన కొన్ని సిద్ధాంతములు ఎంతో ప్రాధాన్యమైనవై ఉన్నాయి గనుక అవి వందల కొలది సంవత్సరాలు క్రైస్తవ్య హద్దులను సార్థకంగా నిర్వచించాయనే విషయాన్ని అర్థం చేసుకున్నామని రూఢీపరచుకొనవలెనని మేము ఆశిస్తున్నాము.

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును సుస్థిర సూత్రములుగా మనము చేసిన చర్చలో ఇంత వరకు, మనము విశ్వాస ప్రమాణము యొక్క చరిత్రను గూర్చి చెప్పుకున్నాము, మరియు సంబంధిత దేవశాస్త్రమును గూర్చిన పైపై పరిశీలనను చూసాము. గనుక ఇప్పుడు, మనము మూడవ పెద్ద అంశమును: అపొస్తలుల విశ్వాస ప్రమాణములో జాబితాగా ఇవ్వబడిన విశ్వాస విషయమైన సుస్థిర సూత్రముల యొక్క కొనసాగుచున్న ప్రాధాన్యతను చర్చించడానికి సిద్ధంగా ఉన్నామన్నట్టే.

# ప్రాముఖ్యత

అపొస్తలుల విశ్వాస ప్రమాణములో గల సిద్ధాంతపరమైన ప్రకటనల ప్రాముఖ్యతకు సంబంధించిన మూడు కోణాలను మేము పేర్కొంటున్నాము. మొదటిదిగా, ఈ ఉపదేశాలు మిగిలిన క్రైస్తవ దేవశాస్త్రమునకు మూలాధారమైనవైయున్నవని మేము వివరిస్తున్నాము. రెండవదిగా, సంఘమందంతటను గల ఈ బోధల సార్వత్రిక ధృవీకరణము గూర్చి మేము తెలియజెప్పుదుము. ఇక మూడవదిగా, ఈ సుస్థిర సూత్రములకు గల ఐక్యపరచు స్వభావము గూర్చి మేము మాటలాడుచుందుము. రండి, అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని సిద్ధాంతముల మూలాధారమైన లక్షణముల గూర్చిన మన అన్వేషణను ప్రారంభించుదాము.

## మూలాధారమైనది

భారీ భవనాలకు బండవంటి గట్టి పునాదులు అవసరమనే ఆలోచన ప్రజలలో అనేకులకు సుపరిచితమైనదే. పునాది మిగిలిన భవన నిర్మాణమంతయు కట్టబడటానికి ఆధారమైయున్నది. కట్టడము కదలకుండా అది కట్టబడిన చోటే స్థిరంగా నిలిచియుండునట్లు పునాది దానిని పట్టుకొనియుండు లంగరైయుంటున్నది, మరియు అది భవనమంతటికి బలమును మరియు స్థిరత్వమును సమకూర్చుతుంది. ఎఫెసీ 2:19-21లో, సంఘము, అపొస్తలులును ప్రవక్తలును, వేసిన పునాది మీద కట్టబడిన ఒక కట్టడము వంటిదని పౌలు తెలియజెప్పాడు. ఇదిగో, ఆయన మాటలనే వినండి:

> మీరు పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది (ఎఫెసీ 2:19-21).

స్థిరమైన, నిజమైన పునాది లేకుండా, సంఘము దేవునికి ఆదరసన్మానములు కలుగజేయు విధంగా కట్టబడనేరదు.

అదే విధంగా, క్రైస్తవ దేవశాస్త్రము దేవునికి ఆదరసన్మానములు కలుగజేస్తే ఆయన ప్రజలకు ప్రయోజనకరమైనదై యుండటానికి అది యథార్థమైన సిద్ధాంతములను మరియు నియమములను గట్టి పునాదిగా వేసికొనినదై యుండవలెను. సంఘమునకు యేసు మూలరాయియై యున్నట్టుగానే, ఆయన బోధలుదేవశాస్త్రమునకు మూలరాయియై యుంటున్నవి. లోకమునకు క్రీస్తును పరిచయము చేయడం ద్వారా అపొస్తలులును ప్రవక్తలును సంఘమునకు పునాదియైయున్నట్టుగానే, అపొస్తలుల విశ్వాస ప్రమాణము దేవశాస్త్రమునకు పునాదియైయుంటున్నది ఎందుకనగా అది మనకు లేఖనములలో గ్రంథస్థం చేయబడిన అపొస్తలుల బోధలను పరిచయము చేయుచున్నది.

> నేడు మనకు ఇన్ని నానా విధములైన క్రైస్తవ శాఖోపశాఖలున్నప్పటికిని, అత్యావశ్యకమైన క్రైస్తవ సిద్ధాంతములను ప్రతి క్రైస్తవుడు, రూఢిపరచుకొనవలసిన

విషయములను అది ఎంతో చక్కగా క్రోడీకరించుచున్నదనేది అపొస్తలుల విశ్వాస ప్రమాణములో గల మనోహరమైన విషయమైయున్నది. దేవుడు ఎవరైయున్నాడు, యేసు క్రీస్తు ఎవరైయున్నాడు, పరిశుద్ధాత్మ చేయు పని మరియు రక్షణ సిద్ధాంతములో, సంఘములో, అంత్య తీర్పు మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడ వరకు కూడా ఈయన ఎలా తన కార్యమును చేయునో వివరింపబడియున్నది. కీలకమైన, అత్యావశ్యకమైన ఈ క్రైస్తవ సిద్ధాంతములు లేకుండా ఒకడు నిజముగా క్రైస్తవ విశ్వాసమును కలిగియుండజాలడు.

— డా. స్టీఫెన్ వెల్లమ్

అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క మూలాధారమైన స్వభావాన్ని మనము రెండు భాగాలలో చూద్దాము. మొదటిదిగా, ఇతర సిద్ధాంతములకు వ్యతిరేకంగా, విమర్శనాత్మకంగా విచారింపబడగల ఒక నిర్ణీతమైన ప్రమాణమును అది ఎలా సమకూర్చుతుంది. రెండవదిగా, ఇతర నిజమైన సిద్ధాంతములు నిర్మింపబడిన సహేతుకమైన ఆధారమై అది ఎలా ప్రయోజనకరంగా ఉంటున్నది. అపొస్తలుల విశ్వాస ప్రమాణము దేవశాస్త్ర సంబంధమైన నిర్ణీత ప్రమాణమైయున్నదనే విషయముతో ప్రారంభిద్దాం.

## నిర్ణీత ప్రమాణము

అపొస్తలుల విశ్వాస ప్రమాణము సిద్ధాంతపరమైన ప్రమాణముగా పనిచేయుచున్నది ఎందుకనగా అనేక అతి పెద్ద, అత్యంత ప్రాముఖ్యమైన క్రైస్తవ్య ఆలోచనలను అది నివేదిస్తుంది. ఈ ఆలోచనలు ప్రతి ఒక్కరి చేత గుర్తింపబడి హత్తుకొనబడునట్లు లేఖనములలో ఎంతో స్పష్టంగా ఉపదేశింపబడియున్నవి. మేము ఇదివరకే ఈ పాఠములో తెలియజెప్పినట్టుగా, ఈ బోధలు క్రైస్తవ్యమునకు ఆవశ్యకమైనవైయున్నవి. తత్ఫలితంగా, మనము హత్తుకొను ఇతరమైన ప్రతి సిద్ధాంతము ఈ బోధలకు అనుగుణ్యముగా ఉండవలెను. అగత్యమైయున్న ఈ బోధలను పరస్పరం వ్యతిరేకించు ఏ ఆలోచననైనను మనము అంగీకరింపజాలము.

నీవెప్పుడైనా ఒక ధ్వనివిడంబకుడు మాటలాడుచుండగా విన్నావా? అతడు తన గొంతులో నుంచి వచ్చు మాటలను వినిపిస్తూనే, అతడు మాటలాడటం లేదని భ్రమ కలిగించబడునట్లు మాటలాడగల నిపుణుడైయున్నాడు. వారు తరచుగా తోలుబొమ్మల అభినయముల ద్వారా మాట్లాడుచుందురు, ఆ తోలుబొమ్మమరియు ఈ నిపుణుడు కలిసి సంభాషించుకొనుచున్నట్టుగా ఉంటుంది. ఇట్టి నిపుణుడు తాను వాడుచుండు తోలుబొమ్మ అక్షరాలా సజీవంగా ఉన్నట్లు కూడా చేయగలడు. కాని అతడు చేసేదంతా ఎంతటి ఒప్పింపును కలిగించునదైనప్పటికీ, మాట్లాడుచున్నది వాస్తవముగా ఈ తోలుబొమ్మ కాదు కాని ఆ నిపుణుడే అని మనమెరుగుదుము. ఎందుకని?

అవును, సమాధానం సామాన్యమైనదే. తోలు బొమ్మల్లో ప్రాణం లేదనియు, గనుక అవి సజీవమైనవి కావు మరియు అవి నిజముగా మాటలాడలేవనియు మనమెరుగుదుము. కాబట్టి, మాటలాడుచున్నట్టుగా అగుపించు తోలుబొమ్మను మనము గమనించునప్పుడు, వాస్తవమైయున్నదని మనకు తెలిసిన ప్రమాణం ఆధారంగా మన అనుభవమును నిర్ణయించుకుంటాము. ఆ తోలుబోమ్మె



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మాటలాడుచున్నదని ఎంత స్పష్టంగా అ(వి)నిపించినా, మన కంటికి కనబడుచు, మన చెవులకు వినబడుచున్నదంతా వంచనయని మన ప్రమాణము మనకు తెలియజెప్పుచుండును. కాబట్టి మనము దానిని నమ్మడానికి నిరాకరిస్తాము. ఆ తోలుబొమ్మ సజీవంగా ఉన్నట్టు మరియు దాని మనస్సులోని మాటను అది ఎలా బయటపెట్టుచున్నదో మనము వివరింపలేకపోవచ్చు. కాని మన ప్రమాణమునకు పొంతనగల సహేతుకమైన వివరణ ఉండాలని మనమెరుగుదుము.

అదే విధంగా, మనము ఎన్నటికినీ వాటిని మార్చలేనంత బలముగా అంటిపెట్టుకొనియున్న అత్యంత ప్రాధాన్యమైన నమ్మకములను అపొస్తలుల విశ్వాస ప్రమాణము క్రోడీకరించుచున్నది. ఈ విషయాలను గూర్చి బైబిలు ఎంతో స్పష్టంగా ఉన్నదనియు, అవి ఎంతో ప్రాముఖ్యమైనవనియు, వాటి విషయంలో మనము ఎన్నడును రాజీపడజాలమనియు మనము నమ్ముచున్నాము. గనుక, ప్రజలు ఇతరమైన దృక్పథములను మనకు ఎన్ని వినిపించినప్పటికిని, అత్యంత ప్రాధాన్యమైన లేఖనముల బోధలతో ఘర్షణపడు దేనినైనను మనము నమ్మమని వాటిని నిరాకరిస్తాము.

విశ్వాస ప్రమాణమును ఒక ప్రామాణిక కొలబద్దగా ప్రయోగించుకొనుట, అబద్ధ బోధకులు మనకు తప్పుడు దేవశాస్త్రమును నివేదించుచుండు తరుణంలో లేఖనముల యెడల మనము విశ్వసనీయమైనవారమై యుండునట్లు మనకు సహాయకరంగా ఉంటుందది. మనలో అనేకులు వారి వాదోపవాదాలలో సుశిక్షితులై యుండువారిని కలుసుకుంటున్నారు, వ్యక్తులుగా — వారు పొరపాటుగా అభిప్రాయపడుచున్నప్పటికీ లేదా అబద్ధము చెప్పుచున్నప్పటికీ, వారు చెప్పే ప్రతి దానిని నమ్మాలను బుద్ధిపుట్టునంతటి బలవంతంగా సాధించువారైయుంటారు వారు. కాబట్టి, మనము లేఖనముల బోధలనే అంటిపట్టుకొని యుండగలుగునట్లు ప్రధానమైన నమ్మకములను గూర్చిన ఒక చిన్న జాబితాను మనము కలిగియుండటానికి అది మనకు సహాయకరంగా ఉంటుంది. ఇటువంటి లంగరును మనకు అపొస్తలుల విశ్వాస ప్రమాణము సమకూర్చుతుంది.

ఉదాహరణకు, సంఘము అంకురించిన తొలి శతాబ్దములలో అది ప్రతిస్పందించిన అనేక ముఖ్యమైన సిద్ధాంత వ్యతిరేక బోధలుండినవి. జ్ఞోస్తికవాదము వీటిలో ఒకటైయున్నది. ఇతర విషయాలతో పాటుగా, మన భౌతిక శరీరములు చెడ్డవి, మరియు రక్షణ కార్యములో మన శరీరములలో నిర్బంధింపబడిన మన ఆత్మలు విడిపింపబడుట కలిసియున్నదనే విషయాలను ఆ వాదము ఉపదేశించింది. ఈ తప్పును ప్రతివాదము చేత ఎలా పడగొట్టాలో ఆది సంఘములోని ప్రతి క్రైస్తవునికి తెలియదు. కాని అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని సిద్ధాంతములను గూర్చి శిక్షణ పొందినవారు లేఖనములు బోధిస్తున్న శరీర పునరుత్థానము ఆధారం చేసికొని ఇట్టి సిద్ధాంత వ్యతిరేక బోధలను ఆత్మవిశ్వాసంతో నిరాకరించగలిగారు. అనగా, యేసు మనలను సంపూర్ణ వ్యక్తులనుగా, మన ఆత్మలు మాత్రమే కాదు, కాని మన దేహములను సహితం, విమోచించడానికి వచ్చాడని లేఖనములు బోధిస్తున్నాయి.

తెలివిగల ఒక తర్కము చేత మనలో చాలా మందిమి తికమకపడియున్నాము, లేదా తప్పుగా నిర్ణయించుకున్న లేక తప్పుగా నివేదింపబడిన భోగట్టా చేత తప్పు దోవ పట్టించబడ్డాము. ఇటువంటి తర్కములలోను మరియు విచారణలో తేలిన విషయములలోను తప్పేమిటో మనము ఎల్లప్పుడు వివరించలేము. కాని అలా అయినప్పటికిని, అపొస్తలుల విశ్వాస ప్రమాణమును వ్యతిరేకించు విషయాలను మనము ఆత్మవిశ్వాసంతో నిరాకరింపవచ్చు, ఎందుకనగా ఈ విశ్వాస ప్రమాణము లేఖనముల యెడల విశ్వసనీయమైనదై యున్నదని మనమెరుగుదుము.

సహజంగానే, అపొస్తలుల విశ్వాస ప్రమాణమును లేదా ఇతరమైన ఏ విశ్వాస సంబంధ ప్రకటనైనను లేఖనముల స్థాయికి హెచ్చింపవలెనని మనమెన్నడు ఆశించము. బైబిలొక్కటే నిరాపేక్షంగా నిరాక్షేపణీయమైనదైయున్నది. అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని సుస్థిర సూత్రములు సహితం అవి లేఖనములను వ్యతిరేకించుచున్నవని రుజువైనట్లయితే వాటిని నిరాకరింపవచ్చు. కాని అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఆది సంఘము ఆవిర్భవించిన తొలి శాతబ్దముల నుంచి యుగయుగాలుగా అది కార్యసార్ధకమైనదేయని రుజువవుతూ వచ్చుచున్నది. అది బైబిలు యొక్క ఖచ్చితమైన ప్రాతిపాదికగల ప్రతినిధియైయున్నదని పలుమార్లు చూపించబడింది. కాబట్టి, నేటి ఆధునిక ప్రపంచంలో మనకెదురయ్యే అనేక సిద్ధాంతాలలో ఏది సరైనదో, కాదో నిర్ణయించుకోడానికి ఒక ప్రమాణముగా దీనిని మనము ఆత్మవిశ్వాసంగల ధైర్యముతో వాడుకొనవచ్చు.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము సిద్ధాంతపరంగా ఎలా మనకు ఒక నిర్ణీత ప్రమాణముగా ఉపయోగపడగలదో చర్చించిన మీదట, దానికి సంబంధించిన మూలాధారమైన విషయాలలో మరొక కోణాన్ని: దేవశాస్త్రమును గూర్చిన ఇతర దృష్టికోణములకు సహేతుకమైన ఆధారంగా దాని ఉపయోగమును, పరిశీలించటానికి సిద్ధంగా ఉన్నాము.

## హేతుబద్ధమైన ఆధారం

అభిప్రాయముల నడుమ గల హేతుబద్ధమైన సంబంధం ఒక నదికిని దానికి మూలాధారమైనవై యుండే సెలయేరులకును ఉండునటువంటి సంబంధమైయున్నది. హేతుబద్ధంగా ప్రాథమిక అభిప్రాయములు ఒక నదికి మూలాధారమైయుండు సెలయేరుల వంటివి. అవి ఇతర అభిప్రాయములకు మూలమైయుండును. హేతుబద్ధంగా ఆధారపడు అభిప్రాయాలు మూలాధారమైయున్న అట్టి సెలయేరుల నుంచి స్వాభావికంగా ప్రవహించు నది వంటివైయున్నవి. కాబట్టి, ఒక అభిప్రాయం మరొక హేతుబద్ధమైన అభిప్రాయమునకు ప్రయోజనపడుచున్నదని మనము చెప్పునప్పుడు, హేతుబద్ధముగా ప్రాథమికమైనదైయున్న అభిప్రాయము నుంచి హేతుబద్ధంగా పరాధీనమైయుండు ఇతర అభిప్రాయాలు స్థాపింపబడు వరకు ముందుకు సాగగల హేతుబద్ధమైన తర్కమును మనము కల్పించుకొనగలమనేది మన మనస్సులోని భావమైయున్నది. ఉదాహరణకు అపొస్తలుల విశ్వాస ప్రమాణము తండ్రియైన దేవుని గూర్చి చాలా కొద్ది విషయాలను విశదంగా తెలియజెప్పుచున్నది. అది చెప్పుచున్నదంతా ఇలా ఉన్నది:

పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవుని నేను నమ్ముచున్నాను.

కాని ఈ సిద్ధాంతములు తండ్రిని గూర్చి మనము నమ్ముచున్న అనేక ఇతర విషయాలకు హేతుబద్ధమైన మూలాధారమును రూపొందిస్తున్నాయి. ఉదాహరణకు, దేవుడు పరలోకమునకు మరియు భూలోకమునకు సృష్టికర్తయై యున్నాడనే దాని ఆధారంగా, ఆయన పరలోకము మరియు భూలోకముపై అధికారము కలిగియున్నాడనియు, ఆది సృష్టి మంచిదైయుండినదనియు, స్వాభావిక లోకమును చూచుట ద్వారా దేవుని గూర్చి నేర్చుకొనవచ్చుననియు మనము యుక్తముగా విశ్వసిస్తున్నాము.

ఒక వృక్షమును చూచుట ద్వారా హేతుబద్ధముగా ప్రాథమికమైనవైయున్న సిద్ధాంతముల విలువను మనము సోదాహరణంగా చిత్రీకరించవచ్చు. దానిలో నుంచి దేవశాస్త్రమను వృక్షము ఎదుగుచుండగా, భూమియే లేఖనమైయున్నదని మనము అనుకొనవచ్చు. వృక్షము యొక్క కాండము,

మరియు దాని పెద్ద పెద్ద కొమ్మలు, అత్యంత మౌలికమైన సిద్ధాంతములకు ప్రతినిధులుగా నిలుచుచున్నవి. ఇవి లేఖనములపై మాత్రమే ఆధారపడినవి మరియు ఆధారపడుచున్నవైయున్నవి. కాని ఈ పెద్ద పెద్ద కొమ్మలు అంతకంతకు ఎక్కువగుచు చిన్న చిన్న కొమ్మలుగా ఎదుగుచుండునట్లు, అవి పెద్ద పెద్ద కొమ్మల నుంచి హేతుబద్ధముగా ఎదుగుచుండు నమ్మకములుగా వృద్ధిచెందుచున్నవి. వృక్షముపై నుండు ఆకులను మనము చూచునప్పుడు, చిన్న చిన్న కొమ్మలపై ఆధారపడు అభిప్రాయాలను మనము చూస్తున్నామని భావించవచ్చు. దీనంతటిని మనము ఈ విధంగా చూచినప్పుడు, అపొస్తలుల విశ్వాస ప్రమాణముతో ఆరంభించుటలో గల విలువ స్పష్టమవుతుంది. మనము మొదట పెద్ద పెద్ద సిద్ధాంతములను నేర్చుకొనవలసిన అవసరత ఉన్నది, అప్పుడే వృక్షము యొక్క ఆకారము చక్కగా ఏర్పడుతుంది, అది లేఖనములలో లోతుగా వేరుపారినదై యుంటుంది.

ఇది మనకు రెండు విధాలుగా సహాయకరంగా ఉంటుంది. ఒకటి, మన దేవశాస్త్ర విధానములోని నానా విధములైన విభిన్న విశ్వాసముల మధ్య గల సంబంధమును మనము చూడగలుగునట్లు మనకు సహాయం చేస్తుంది. రెండవది, అంత ఎక్కువ ప్రాధాన్యమైనవికాని అభిప్రాయములను మన మూలాధారమైన నమ్మకములతో సామరస్యమును కలిగించు విధానాలలో లేఖనముల నుంచి ఎక్కువ ఎడంగా నున్న సిద్ధాంతములను గూర్చి ఆలోచించునట్లు మనకు సహాయం చేస్తుంది.

> అపొస్తలుల విశ్వాస ప్రామాణములోని సిద్ధాంతములు క్రైస్తవ సత్యము యొక్క సారమునకు స్పష్టమైన, స్థిరమైన రూపురేఖలనేర్పరచుచున్నవి. అపొస్తలుల విశ్వాస ప్రమాణము వాస్తవానికి రెండవ శతాబ్దము నాటిదైయున్నది; రెండవ శతాబ్దములో అది లెక్కలేనన్ని రూపములలో వెలువడింది, చివరికి నేడు మనము వాడుకొనుచున్న రూపము దాల్చినది. త్రిత్వము, తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ ఇందులో పేర్కొనబడియున్నారు. ప్రభువైన యేసు శరీరధారియగుట, పాపముల ప్రాయశ్చిత్తార్థమై మరణించుట, విజయోత్సవముతో పునరుత్థానుడగుట, మరియు మన ప్రభువు తిరిగి రానైయున్న విషయములు కూడా కలవు. పాపక్షమాపణ కలదు. క్రీస్తు నందు తిరిగి జన్మించినవారి సహవాసముగా సంఘమును గూర్చిన వాస్తవికత కూడా ఇందులో ఉన్నది. కాలక్రమ ప్రకారంగా అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క ఫలితాలను మదింపు చేసుకుంటూ సంబంధిత సిద్ధాంతములను నొక్కివక్కాణించుట కంటే ఏ సంఘములోనైనా ఇంతకు మించి నిజముగా ఆరోగ్యకరమైయున్న విషయమేదియు ఉండదని నేను అనుకొనుచున్నాను.
>
> — డా. జే. ఐ. పార్కర్

దాని మూలాధారమైన స్వభావమునకు సంబంధించి అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఎంత ప్రాముఖ్యమైనదై యున్నదో మనము నేర్చుకున్నాము, గనుక ఇప్పుడు దాని బోధల సార్వత్రిక ధృవీకరణమును వర్ణించడానికి మనము సిద్ధంగా ఉన్నామని అర్థం.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## సార్వత్రికము

వాస్తవములలో గల సత్యమును మనము తీర్మానించడానికి వేర్వేరు సాక్షులు చెప్పుచున్న వివరాలను చూచుట ఒక మార్గమైయున్నది. ఒక అభిప్రాయమును గూర్చిన సత్యమును ఎంత ఎక్కువ మంది సాక్షులు సూచిస్తే, మనము దానిని నమ్మడానికి గల అవకాశములు అంత ఎక్కువగును. ఇది ఇలా ఉండగా, దేవశాస్త్రము విషయములో కూడా ఇదే సూత్రము వర్తిస్తుంది. మనము నమ్మవలసినదేమిటో నిర్ధారించడానికి మనము ప్రయత్నము చేయుచుండగా, చరిత్ర యందంతట ఇతరులు విశ్వసించినదేమిటో, ఇంతేగాక ఆధునిక ప్రపంచములోని ప్రజలు నమ్ముచున్నదేమిటో తెలిసియుండుట సహాయకరంగా ఉంటుంది. అపొస్తలుల విశ్వాస ప్రమాణమునకు వచ్చినప్పుడు, సిద్ధాంతపరమైన దాని ప్రకటనలు ఎల్లప్పుడు ఎక్కువ మంది క్రైస్తవుల చేత ఎక్కువ చోట్ల రూఢిపరచబడుచున్నవైయుంటున్నవి.

అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని విశ్వాస విషయికమైన సుస్థిర సూత్రముల సార్వత్రిక స్వభావమును మనము మూడు చారిత్రాత్మకమైన కాలములుగా పరిశోధించి తెలుసుకుందాము. మొదటిదిగా, ఈ నమ్మకములు క్రొత్త నిబంధనపై ఆధారపడినవైయుంటున్నవని మనము చూస్తాము. రెండవదిగా, అవి సంఘ చరిత్రయందంతటను ఎక్కువ మంది క్రైస్తవుల చేత ధృవీకరించబడినవని తెలుసుకుంటాము. ఇక మూడవదిగా, వర్తమానకాల సంఘమును వర్ణించడానికి అవి కొనసాగించుచున్న విధానములను మనము చూస్తాము. క్రొత్త నిబంధన, మరియు అది ఈ సిద్ధాంతములను నిలకడగా ధృవీకరిస్తున్న విషయముతో మొదలుపెడదాము, రండి.

### క్రొత్త నిబంధన

సంఘము ఆరంభమైన తొలి రోజుల నుంచి కూడా, క్రీస్తు మరియు అపొస్తలుల బోధలను గూర్చినఅభిప్రాయభేదాలు ఉంటున్నవి. ఈ అభిప్రాయభేదాలలో కొన్ని సంఘమునకు వెలుపల తలెత్తాయి, ఇతరమైనవి సంఘము లోపల నుంచే తలెత్తాయి. ఉదాహరణకు, గలతీ పత్రిక 5వ అధ్యాయములో ఉన్నట్టుగా, నూతనముగా క్రీస్తునంగీకరించిన అన్యజనులు సున్నతి చేయబడవలెనని స్వాధికారంతో అడిగిన యూదులైన క్రైస్తవులకు వ్యక్తిరేకంగా పౌలు తరచుగా రచించాడు. సంఘములో అబద్ధ బోధకులుందురని పేతురు, ఆయన రచించిన 2వ పత్రిక 2వ అధ్యాయంలో హెచ్చరిస్తున్నాడు. యేసు మరియు అపొస్తలులు నానా విధములైన ప్రజల యొక్క పొరపాటుపడిన అభిప్రాయములను సరిదిద్దిన సందర్భముల ఉదాహరణములు క్రొత్త నిబంధనలో ఎన్నో ఉన్నవి.

కీలకమైన నమ్మకములు అనిశ్చిత స్థితిలో ఉన్నప్పుడు, సంఘములోని తప్పులు అపాయకరమైనవగును. ఈ కారణాన్ని బట్టే దేవశాస్త్రము యొక్క మూలాధారమైన విషయాలలో తలెత్తిన తప్పులను సరిదిద్దుటగూర్చి యేసు మరియు క్రొత్త నిబంధన గ్రంథకర్తలు ఎంతో ఆందోళన చెందుచుండిరి. మరియు వారు ఒక ప్రక్క సరిదిద్దుచునే, మరొక ప్రక్క ఒకరితో నొకరు సంపూర్తిగా ఏకీభవించడమనేది గమనార్హమైన సంగతైయున్నది. ఈ సమయంలో సంఘములో అనేక అబద్ధ బోధలుండినప్పటికిని, క్రొత్త నిబంధన దాని విషయములో తగ్గని ఐక్యతను ప్రదర్శించుచున్నది.

> సంఘము ఈ పుస్తకములు గల ఒక ప్రామాణిక లేఖనమును
> వ్యవస్థాపించుకున్నదనే వాస్తవము — అన్నట్టు, దీనిని సిద్ధం చేయడానికి

> సంఘానికి వాస్తవముగా శతాబ్దాల సమయం పట్టింది, గనుక అది శీఘ్రగతిన చేసి ముగించబడిన ప్రక్రియ కాదు — ఇచ్చట ఐక్యత గూర్చిన మూలాంశమున్నదనే సంగతి సంఘమును పరిగణలోనికి తీసికొని చేయబడిన తీర్మానమైయున్నదని సూచించుచున్నది. ఇది ఏదో అతి సులభంగా ఇతరులకు అందజేయబడు విషయం కాదు, భావోద్రేకము లేకుండా ఆచరణాత్మకంగా చూస్తే, ఇది గత 2000 సంవత్సరాలుగా సంఘము లోపలి విద్వాంసుల తీర్మానమైయుండినది. అట్లయినను, క్రొత్త నిబంధన పుస్తకముల మధ్య నుండు ప్రధాన ఐక్యత గూర్చి మనము మాటలాడుకొనునప్పుడు, వాటి మధ్య గల దృక్పథంలో తేడాలున్నాయనే విషయాన్ని మనము అంగీకరించవలసియుంటుంది. దృష్టికోణములలో గల తేడాలు, వాస్తవానికి సిద్ధాంతపరమైన ధృవీకరణములను ప్రతికూలించు పరిస్థితిగా మారడంలేదనేది ఆచరణాత్మకమైన విషయమైయున్నదని నేను అనుకుంటున్నాను. మన ఎదుట విభిన్నమైన దృక్పథాలు, విభిన్నమైన ఉద్ఘాటనలు, వాస్తవికత గూర్చి మాటలాడుకొనుటలో వేర్వేరు విధానాలు, వాస్తవికత గూర్చిన వేర్వేరు కోణాలు తలెత్తెను. కాని, కనీసం నా తీర్మానం ప్రకారమైనా, క్రొత్త నిబంధనలోని నానావిధ పుస్తకముల మధ్య ఎటువంటి కఠోరమైన వైరుధ్యం ఏదియు లేదు.
>
> — డా. డేవిడ్ బౌర్

ఈ ఐక్యత దృష్ట్యా, అపొస్తలుల విశ్వాస ప్రమాణములో జాబితాగా ఇయ్యబడిన విశ్వాస విషయిక సుస్థిర సూత్రములను క్రొత్త నిబంధన రూఢిపరచుచున్నప్పుడు, అది చాలా సార్వత్రికంగా చేయుచున్నదని చెప్పుకొనడం న్యాయసమ్మతమైన సంగతవుతుంది. తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ యొక్క దేవత్వము పక్షంగా అది నిలుకడగా తర్కించుచున్నది, అదే సమయంలో దేవుడొక్కడే ఉన్నాడని నొక్కి వక్కాణించుచున్నది. క్రీస్తు కన్యక గర్భమున దాల్చబడుట, ఆయన పుట్టుక, జీవితము, పరిచర్య, మరణము, పునరుత్థానము మరియు ఆరోహణము మొదలగు విశ్వాస ప్రమాణ సంబంధమైన వాస్తవాలను సువార్తలు నివేదించుచున్నవి. సంఘము మరియు రక్షణ గూర్చి విశ్వాస ప్రమాణములో గల ప్రకటనలకు క్రొత్త నిబంధనలోని పుస్తకములు సంపూర్తిగా మద్దతు పలుకుచున్నవి.

క్రొత్త నిబంధన విషయమై నేర్చుకున్నాము గనుక, ఈ నమ్మకములు సంబంధిత లక్షణాలను సంఘ చరిత్రయందంతటను క్రైస్తవ్యమునకు సార్వత్రికంగా ఎలా ఆపాదించాయో ఇప్పుడు చూద్దాము.

## సంఘ చరిత్ర

క్రొత్త నిబంధనలోని సంఘము వలెనే, అటు తరువాత శతాబ్దములలోని సంఘము బహుముఖత్వముగల దేవశాస్త్రములను ప్రదర్శించింది. అనేక చిన్న చిన్న విషయాలలో, చాలా తక్కువ ఐక్యత నెలకొనియుంటుంది. కాని అతి ప్రాధాన్యమైన సిద్ధాంతములు, ఉదాహరణకు అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని విశ్వాస విషయికమైన సుస్థిర సూత్రములు, ఇంచుమించు సార్వత్రికంగా

అంగీకరించబడినవి మరియు రూఢిపరచబడినవి. మూలాధారమైన ఈ నమ్మకములు నిరాకరింపబడిన ఆ యా సందర్భములలో, అభిప్రాయభేదములు ప్రకటించువారిని సంఘము మరియు చరిత్ర ఎక్కువగా మత విభేదాలు పుట్టించే అభిప్రాయలు గలవారిగా, అబద్ధ బోధకులుగా పరిగణించాయి.

ఉదాహరణకు, క్రీ.శ. నాలుగవ శతాబ్దములో సంభవించిన సంఘటనలను గూర్చి ఒకసారి ఆలోచించండి. ఈ కాలములో అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క తొలి భాషాంతరీకరణములు అప్పటికే వాడుకలో ఉండినవి. చరిత్రలోనే ఈ సమయంలో, సంఘము దాని సమాలోచన సభల లోపలే పరిష్కరించుకొనిన అనేక సిద్ధాంత వ్యతిరేక ఉపదేశములు తలెత్తినవి. ఈ సమాలోచన సభలలో కొన్ని స్థానికమైనవైయుండెను, కాని ఇతరమైనవి సమస్త క్రైస్తవ ప్రపంచానికి సంబంధించినవిగా ఎంచబడినవి ఎందుకనగా వాటిలో ప్రపంచ నలుమూలల్లోని సంఘములకు సంబంధించిన బిషప్పులుండురి. ఉదాహరణకు క్రీ.శ. 325 నాటి నైసియా మహా సభ మరియు క్రీ.శ. 381 నాటి కాంస్టాంటినోపుల్ మహా సభ మున్నగునవి అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని అనేక విశ్వాస విషయిక సుస్థిర సూత్రములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుచుండిన విశ్వవ్యాప్త క్రైస్తవ సమాలోచన సభలై యుండినవి.

ఆధునిక నైసీయా విశ్వాస ప్రమాణము ఆరంభములో క్రీ.శ. 325లో నిర్వహింపబడిన నైసియా మహా సభలో చిత్తుప్రతిగా వ్రాయబడి, క్రీ.శ. 381లో నిర్వహించబడిన కాంస్టాంటినోపుల్ మహా సభలో దాని ప్రస్తుత రూపాన్ని సంతరించుకున్నది. ఇది ఎక్కువగా అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క విస్తరణము మరియు వివరణమునై యుండి, విశ్వాస ప్రమాణమునకు సంబంధించిన అబద్ధ అర్థవివరణములను నిరోధించు నిమిత్తము దానిలోని అనేక అభిప్రాయాలను విశదీకరించుటకు ఉద్దేశింపబడినదైయున్నది.

ఉదాహరణకు, జ్ఞోస్తికవాదమని పిలువబడుచున్న సిద్ధాంత వ్యతిరేక బోధ, ఈ విశాల విశ్వమును సృజించిన బైబిలు యొక్క దేవుడు తానే మరొక దేవుని చేత సృజింపబడినాడని బోధించినది. జ్ఞోస్తికవాదము వంటి సిద్ధాంత వ్యతిరేక బోధలు అపొస్తలుల విశ్వాస ప్రమాణము చేత తేటతెల్లముగా ఖండింపబడలేదు, గనుక నైసీయ విశ్వాస ప్రమాణము, అపొస్తలుల విశ్వాస ప్రమాణమును మరింత ఎక్కువగా విశదపరచు భాషను ప్రయోగించింది.

నిర్దిష్టంగా, "పరలోక భూలోకముల సృష్టికర్తయగు సర్వశక్తిగల తండ్రియైన దేవుని నేను నమ్ముచున్నాను" అని అపొస్తలుల విశ్వాస ప్రమాణము చెప్పుచుండిన చోట,నైసీయా విశ్వాస ప్రమాణము తరువాత మాటల్లోగల విస్తృత ప్రకటనను ఇచ్చుచున్నది: పరలోక భూలోకములకును, దృశ్యాదృశ్యములైన అన్నిటికిని సృష్టికర్తయగు సర్వశక్తిగల తండ్రియైన ఒక్కడే దేవుని నమ్ముచున్నాను. ఈ సందర్భములో నాలుగు విషయాలు గమనించండి:

మొదటిది, నైసీయా విశ్వాస ప్రమాణము, అపొస్తలుల విశ్వాస ప్రమాణముపై ఆధారపడియున్నది. వారి సొంత విశ్వాస ప్రమాణమునకు అపొస్తలుల విశ్వాస ప్రమాణమును ఆధారంగా చేసుకొనుట ద్వారా సంఘము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును సార్వత్రికంగా రూఢిపరచుచున్నదని విశ్వవ్యాప్త క్రైస్తవ నైసియా మహా సభ ప్రదర్శించింది.

రెండవది, నైసియా విశ్వాస ప్రమాణము "నేను" స్థానంలో "మేము" అనే పదంతో మొదలయ్యింది. అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఒకడు బాప్తిస్మము పొందు సమయంలో వ్యక్తిగత విశ్వాసపుటొప్పుకోలుగా ఉండవలెనని ఉద్దేశింపబడినదై యుండగా, నైసీయా విశ్వాస ప్రమాణము,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంఘము అవే సిద్ధాంతములను సార్వత్రికంగాను మరియు సామూహికంగాను ఆమోదించుచున్న ఒక ప్రకటనయైయున్నది.

మూడవది, నైసీయా విశ్వాస ప్రమాణము "దేవుడు" అనే పదమునకు ముందు "ఒక్కడే" అనే మాటను చేర్చుచు ఎక్కువ స్పష్టతనిచ్చినది. అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని: ఒక్కడే దేవుడున్నాడను అంతర్భావమును ఇది మరింత విశదపరచింది.

నాలుగవది, నైసీయ విశ్వాస ప్రమాణము సమస్తమును, ఆత్మల వంటి అదృశ్య విషయములతో సహా, దేవుడే సృజించాడనే స్పష్టతనిచ్చినది. దేవుడు తానే సృజింపబడలేదనే విషయాన్ని ఇది స్పష్టం చేసింది. మరొక పర్యాయం, అపొస్తలుల విశ్వాస ప్రమాణములో ఈ విషయం సుస్పష్టమైనదైయుండినది, గనుక నైసీయా విశ్వాస ప్రమాణము ఆ విషయాన్ని మరింత స్పష్టంగా చేయుచుండింది.

శతాబ్దాల తరబడి ఇతర సమాలోచన సభలు మరియు దేవశాస్త్ర విధ్వాంసులు ఇవ్విధమైన దృఢీకరణములు మరియు స్పష్టతలు ఇచ్చుచునే యుండిరి. అప్పుడప్పుడు, ఇట్టి సమాలోచన సభల తీర్మానములు సంఘములన్నిటి చేత అంగీకరింపబడలేదు. గనుక ఒక సమాలోచన సభ, కొన్ని సంఘముల దృష్టికోణములను ఖండించుచుండింది; మరొక సమాలోచన సభ, ఇతర సంఘముల దృక్పథములను ఖండించుచుండింది. కాని ఎక్కువ సందర్భాలలో, ఈ వివాదములు తలెత్తుచుండిన ఇరుపక్షముల సంఘములు అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని ప్రాథమిక నియమములను రూఢీపరచుటను కొనసాగించాయి.

ఈ హేతువునుబట్టి, అపొస్తలుల విశ్వాస ప్రమాణము సర్వసాధారణంగా క్రైస్తవ విశ్వాసము యొక్క అత్యంత ప్రాథమికమైన మరియు అత్యంత విశ్వవ్యాప్తమైన క్రైస్తవ ప్రకటనగా పరిగణించబడింది. చరిత్రయందంతటను విశ్వవ్యాప్త క్రైస్తవ అంగీకారము నిమిత్తమై నైసీయా విశ్వాస ప్రమాణమే అపొస్తలుల విశ్వాస ప్రమాణమును ఆశ్రయించింది. కాని నైసీయా విశ్వాస ప్రమాణము అంత దగ్గరగా ప్రాథమికమైనదిగా లేదు. దేవశాస్త్ర పండితులు సహితం అపార్థం చేసుకొనుచున్నవి దేవశాస్త్రమునకు సంబంధించిన అనేక ప్రకటనలు అందులో ఉన్నాయి. అందుచేత మేము క్రైస్తవ విశ్వాసమునకు సంబంధించిన అతి ప్రధానమైన మూల సూత్రములను గూర్చిన ఈ అధ్యయనమునకు పునాదిగా అపొస్తలుల విశ్వాస ప్రమాణమును ఎన్నుకున్నాము.

ఇంత వరకు మేము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును క్రొత్త నిబంధన సార్వత్రికంగా ఏకీభవిస్తున్న విషయాన్ని సూచించాము, మరియు సంఘ చరిత్ర యందంతటను దాని సిద్ధాంతములు అంగీకరింపబడిన విషయాన్ని పేర్కొన్నాము. గనుక ఇప్పుడు, క్రైస్తవ సంఘమును నేడు సహితం ఇవే నమ్మకములు వర్ణిస్తున్నాయని గుర్తిస్తూ, వర్తమాన కాలమును గూర్చి నేర్చుకొనడానికి మనము సిద్ధంగా ఉన్నాము.

## ప్రస్తుత పరిస్థితి

ప్రతి యుగంలోను, సంఘము శతాబ్దాల తరబడి అంటిపట్టుకొనియుండిన ప్రాథమిక నమ్మకములను అబద్ధ బోధకులు అంగీకరించలేదు. నేటి ఆధునిక ప్రపంచంలో, యెహోవా సాక్షులు మరియు మార్మోనుల వంటి విభిన్న పూజలు చేయువారు తాము క్రైస్తవులైయున్నారని తమ్మునుతాము లెక్కించుకుంటారు ఎందుకనగా వారు బైబిలును అంగీకరిస్తారు మరియు క్రీస్తును ఏదో ఒక విధానంలో అనుసరించడానికి ప్రయత్నిస్తారు. కాని వారు యథార్థముగా క్రైస్తవులు కారు ఎందుకనగా వారు రెండు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వేల సంవత్సరాలుగా క్రైస్తవ్య పరిమితులను నిర్వహించిన ప్రాథమిక నమ్మకములను — అపొస్తలుల విశ్వాస ప్రమాణములో గల విశ్వాస విషయిక సుస్థిర సూత్రములలో కనుగొనబడగల నమ్మకములను — ఒప్పుకొనరు. క్రైస్తవ సంఘముల లోపలే గల కొందరు వ్యక్తిగత బోధకుల వలె, విభిన్న పూజలు చేయువారుగా గుర్తింపబడిన కొన్ని సంఘములు సహితం ఇదే విధంగా ప్రాథమిక బోధలను అంగీకరించవు.

కాని అపొస్తలుల విశ్వాస ప్రమాణములో జాబితాగా ఇవ్వబడిన సిద్ధాంతములను ఇంత మంది నిరాకరించుచున్నట్లయితే, ఈ విశ్వాస ప్రమాణము నేటి సంఘాన్ని సార్వత్రికంగా వర్ణించుచున్నదని మనమెలా చెప్పగలము? సరే, అయితే సమాధానం రెండు విధాలలో ఉన్నది. ఒక ప్రక్క క్రైస్తవులమని స్వాధికారంతో చెప్పుకొనెడు అత్యధిక సంఘాలు ఈ సిద్ధాంతాలను ధృవీకరిస్తాయి. బాప్టిస్టులు, మెథడిస్టులు, లూథరన్ సంఘములు, ఆంగ్లికన్లు, ప్రెస్బిటేరియాన్లు మొదలగు సాంప్రదాయిక ప్రొటెస్టెంట్ సంఘములు వాటిని బోధించుచున్నవి మరియు నమ్ముచున్నవి. వాటితో సహా, రోమన్ కాథలిక్ సంఘము మరియు ప్రాచ్య ఆర్థోడాక్స్ సంఘాల వంటి ప్రొటెస్టెంటేతర పెద్ద పెద్ద సంఘములు కూడా వీటిని ధృవీకరించుచున్నవి.

ఇంతేగాక, ఈ సిద్ధాంతములను అంగీకరించని సంఘములు "క్రైస్తవ" సంఘములని పిలువబడకపోవడం బహుశా యుక్తం కావచ్చు. వారు బైబిలును ఆమోదించవచ్చు మరియు మేము క్రీస్తును వెంబడించుచున్నామని చెప్పుకొనవచ్చు, కాని లేఖనముల బోధలను లేదా చరిత్ర ప్రసిద్ధమైన సంఘమును వారు వాస్తవంగా హత్తుకొనలేదు. ఇందు మూలమున, వారు యథార్థముగా క్రైస్తవులు కారు.

> ఇది ఇలా ఉండగా, అపొస్తలుల విశ్వాస ప్రమాణములో వ్యక్తము చేయబడిన సిద్ధాంతముల ప్రాముఖ్యతను గూర్చి మనము ఆలోచించినట్లయితే, సంఘము జీవించియుండుటకు మరియు సువార్త స్వభావమును మరియు క్రీస్తునందలి మన సొంత రక్షణను మనము గ్రహించుటకు ఈ విషయాలు బొత్తిగా అత్యావశ్యకమైనవై యుంటున్నవి. ఉదాహరణకు, విశ్వాస ప్రమాణములు త్రియేక దేవుని స్వభావమును మనకు తెలియజెప్పుచున్నవి: దేవుడు తండ్రియైయున్నాడు, దేవుడు కుమారుడైయున్నాడు, దేవుడు పరిశుద్ధాత్మయునైయున్నాడు. గనుక, మనము క్రైస్తవులమై యుండగోరినట్లయితే, త్రిత్వ సిద్ధాంతము మన విశ్వాసమునకు ఏదో ఒక ఆకర్షణీయమైన పైపై పూత అయ్యున్నట్టుగా, ఏదో ఒక విధమైన కొంచెం అదనపు "ఉత్తేజమును" అది ఇచ్చుచున్నట్టుగా మనము నటించజాలము. దానికి బదులుగా త్రిత్వ సిద్ధాంతము మన దేవుడు తన 'సారము' లో నిజముగా ఎవరైయున్నాడు, అనే ఒక ప్రకటనయైయున్నది.
>
> — డా. స్టీవ్ బ్లేక్ మోర్

> అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని సిద్ధాంతములు అవశ్యకమైనవైయున్నవి మరియు అవి క్రైస్తవ్యమునకు ప్రాథమికమైనవైయున్నవని నేను చెప్పగలను. నిజముగా, వాటి నుంచి నీ దశను మార్చుకున్నట్లయితే, నీవు చరిత్ర ప్రసిద్ధమైన

> క్రైస్తవ విశ్వాసము నుంచి దూరంగా తొలగిపోతున్నావు. ఆది సంఘం అనుభవం ఇదే, గనుక బైబిలు మాటలకు అర్థవివరణ చెప్పడానికి ఎన్నో విధాలైన వేర్వేరు మార్గాలున్నాయనే విషయాన్ని వారు తెలుసుకున్నారు మరియు, "ఇదే సరైన విధానము" అని వారు చెప్పారు. అది రైలు పట్టాల వంటిదైయున్నది: "బైబిలు మాటలకు అర్థ వివరణ చెప్పడానికి ఇదే సరైన దారి." ఈ మార్గంలో వెళ్లినట్లయితే అత్యావశ్యకమైయున్న క్రైస్తవ విశ్వాసము నుంచి తొలగిపోతున్నామని అర్థం. కాబట్టి నేటి వరకు కూడా అపొస్తలుల విశ్వాస ప్రమాణము, ప్రామాణికమైన బైబిలు సంబంధమైన విశ్వాసము యొక్క అతిముఖ్యమైన స్వభావమును నిర్వచించుచున్నదని, నేను అనుకుంటున్నాను.
>
> — డా. పీటర్ వాల్కర్

అపొస్తలుల విశ్వాస ప్రమాణములో క్రోడీకరించబడిన నమ్మికలు ఎంత ప్రాధాన్యమైనవి మరియు సార్వత్రికమైనవంటే, అవి విశ్వాసుల మీద ఐక్య ప్రభావము చూపుతాయి. ఆధునిక సంఘములో అనేక విభజనలు ఉన్నాయి కాబట్టి ఇది నేడు మరింత ఉపయోగకరంగా ఉంది.

## ఐక్యము చేయబడుట

దేవశాస్త్రము నేర్చుకోవలసిన అవసరం లేదని వాదించే చిత్తశుద్ధిగల క్రైస్తవులు బహుశా మీకు తటస్థపడియుండవచ్చు, ఎందుకనగా ఈ సిద్ధాంతములు క్రైస్తవులను ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని విభజిస్తున్నాయేతప్ప ఐక్యపరచడం లేదని వారు ఒప్పింపబడియున్నారు. "యేసు మనలను ఐక్యపరచుచున్నాడు, కాని సిద్ధాంతములు మనలను విభజిస్తున్నాయి" వంటి నినాదములతో వారు ఈ ఎదురింపును సాంప్రదాయికమైన దేవశాస్త్రమునకు విస్తరింపజేస్తారు. ఈ మాటల్లో ఎంతో కొంత సత్యము లేకపోలేదు. యుగయుగాలుగా క్రైస్తవులు ఒకరి నుంచి మరొకరు వేర్పడినవారైయుంటున్నారు, ఒకరి నొకరు ఖండించుకొనుచున్నారు, ఒకరి నొకరు హింసించుకొనుచున్నారు మరియు సిద్ధాంతపరమైన విషయాలలో ఒకరిపై మరొకరు యుద్ధాలు సహితం చేసారు. ఇది ఇలా ఉన్నప్పటికిని, సిద్ధాంతపరమైన సమైక్యత కొరకు సంఘము పోరాడుచుండవలెనని క్రొత్త నిబంధన నేడు సహితం సంఘమును ప్రోత్సహించుచున్నది. ఉదాహరణ, ఎఫెసీ 4:11-13లో, మనము ఈ విధంగా చదువుతాము:

> మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వముపొంది, సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు . . . ఆయన [యేసు] కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను (ఎఫెసీ 4:11-13).

ఈ వాక్యభాగములో, సంఘము క్రీస్తు శరీరమైయున్నదని పౌలు ప్రస్తావించాడు. మరియు మనము విశ్వాసములోను జ్ఞానములోను ఏకత్వము పొందువరకు సంఘము క్రీస్తునందు సంపూర్ణత పొందనేరదని ఆయన సూచించాడు. ఈ హేతువునుబట్టి, సిద్ధాంతపరమైన ఐక్యత ప్రతి క్రైస్తవుని లక్ష్యమై యుండవలెను.

సహజంగానే, మన క్రైస్తవ జీవితము గూర్చిన అనేక ఇతర కోణాలు, సిద్ధాంతము గూర్చిన మన అధ్యయనాన్ని ప్రభావితం చేస్తాయి. మన దేవుని మరియు పొరుగువారిని ప్రేమించుట, పరిశుద్ధతను వెంటాడుట, పరిశుద్ధాత్మ శక్తిపై ఆధారపడుట, మరియు దేవుని మరియు ఆయన వాక్యమును ధ్యానించుట వంటి పనులు మనము చేయాల్సి ఉంటుంది. మనము కేవలము సిద్ధాంతముపైనే మన దృష్టిని కేంద్రీకరించి ఇతర విషయాలను అలక్ష్యము చేసినప్పుడు, మనము బహు ఘోరంగా దారితప్పిపోతాము. 1 కొరింథీ 13:2లో పౌలు ఇలా హెచ్చరిస్తున్నాడు:

> . . . మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, . . .
> ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను ( 1 కొరింథీ. 13:2).

ఈ వచనము మరియు అనేక ఇతర వచనాలు సూచిస్తున్నట్టుగా, దేవశాస్త్ర సంబంధమైన జ్ఞానమును సంపాదించుట ముఖ్యమే, కాని క్రైస్తవ విశ్వాసంలోని అతి గొప్ప శ్రేష్టమైన విషయం అది కాదు.

ఈ విశాలమైన విశ్వవ్యాప్తంగా క్రీస్తును అనుసరించుచున్న వారందరితో మనము పంచుకొను సిద్ధాంతపరమైన ఐక్యతలో ఆనందించుట, దేవశాస్త్ర సంబంధమైన వివాదముల యొక్క వినాశనాత్మకమైన పరిణామములకు దూరంగా ఉండుటకు అత్యంత కార్యసార్ధకమైన విధానములలో ఒకటైయున్నది. దేవశాస్త్రము యొక్క వివరములను గూర్చిన మన ఆందోళనను ఐక్యత గూర్చిన సరైన ఆందోళనతో మనము సమతుల్యము చేసుకొనునప్పుడు, సిద్ధాంతము మనలను విభజించుటకు బదులుగా, వాస్తవముగా అది మనలను ఐక్యపరుస్తుంది.

> నేటి క్రీస్తు సంఘము నిశ్చయంగా ఐక్యతను గూర్చి ఆందోళన చెందుచున్నది. మన మధ్య ఎన్నో శాఖోపశాఖలున్నవి మరియు పరిశుద్ధాత్మ, సంఘములో స్త్రీల పాత్ర, బాప్తిస్మము మున్నగు విషయాలను గూర్చి విభిన్న దృష్టికోణములున్నవి. అయినప్పటికిని ఈనాడు ఈ ఇరవై ఒకటవ శతాబ్దములో కూడా సత్యము కంటే వాస్తవంగా మన చర్యల ఆధారంగా మనము కలిసికట్టుగా కదులుచుండాలని, సర్వలోకమునకు సువార్త నందించాలని మనము ఎక్కువగా ఆందోళన చెందుచున్నామన్నట్టుగానే అగుపిస్తుంది. మన ప్రభువైన యేసు మరియ అపొస్తలుడైన పౌలు, మనము ఐక్యత గూర్చి ఆలోచించునప్పుడు — నేను యోహాను వ్రాసిన సువార్త 17వ అధ్యాయం మరియు ఎఫెసీ 4వ అధ్యాయం గూర్చి ఆలోచిస్తున్నాను — మన ఒకే దేవుడు, ఒకే ప్రభువు, ఒకే ఆత్మ, ఒకే విశ్వాసం, ఒకే బాప్తిస్మమును బట్టి మనము కలిగియున్న ఐక్యతను గూర్చి వారు ఆలోచించుచున్నారనే విషయం చాలా ఆసక్తికరంగా ఉన్నది. కాబట్టి, సత్యములు, లేక,మనము నమ్ముచున్న సత్యముల సముదాయము క్రీస్తునందలి మన ఐక్యతకు పునాదియై యుండవలసిన అవసరమున్నది.

— డా. శామ్యూల్ లింగ్

ప్రపంచమందంతటను యథార్థముగా క్రీస్తును వెంబడించుచున్నవారు వందల కొలది లక్షల్లో ఉన్నారు, అపొస్తలుల విశ్వాస ప్రమాణములో వెల్లడింపబడిన బైబిలు సంబంధమైన బోధల పట్ల వారికిగల నిబద్ధత విషయంలో వారు స్థిరముగా నిలిచియుంటున్నారు. వాస్తవానికి, ఇట్టి నిబద్ధతల మూలాన ఈ నిమిషంలోనే లెక్కలేనంత మంది క్రైస్తవులు హింసల పాలవుతున్నారు అంతే కాదు హతసాక్షులుగా తమ ప్రాణాలు కోల్పోతున్నారు. దేవశాస్త్రమునకు సంబంధించిన అనేక ఇతర విషయాలలో వారు మనతో ఏకీభవించకపోవచ్చు. వాస్తవానికి, మనము అతిప్రియమైన విషయాలుగా అంటిపెట్టుకొనియున్న దృక్పథములను వారు బలముగా ఆక్షేపించవచ్చు. కాని మన మధ్య విభేదాలున్నప్పటికిని, దేవుడు, సంఘము, మరియు రక్షణ గూర్చి విశ్వాస ప్రమాణము తెలియజెప్పుచున్న విషయాలలో మనమందరము ఏకమైయున్నాము. యోహాను 17:23లో యేసు సంఘం కొరకు చేసిన ప్రార్థనను జ్ఞాపకం చేసుకుందాము:

> . . . వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడా ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునుగాక . . . (యోహాను 17:23).

సంఘములో ప్రదర్శింపబడు ఐక్యత, ఆయన తండ్రి చేత పంపబడినాడనుటకు నిదర్శనమైయున్నదని యేసు తెలియజెప్పుచున్న విషయాన్ని గమనించండి. మనము క్రీస్తును అనుసరించుచున్న ఇతరులతో భుజం భుజం కలిపి నిలబడునప్పుడు, దేవశాస్త్ర సంబంధంగా మనకందరికిని సమిష్టిగా సామాన్యమైయున్న విషయాలను ఉద్ఘాటించునప్పుడు, మనము ప్రకటించు సువార్త సత్యమైనదని మనము లోకమునకు సాక్ష్యమిచ్చుచున్నవారమవుదుము, మరియు ఇది మన సువార్తీకరణమునకు బలమును చేకూర్చుతుంది.

> సువార్త అనగా ఏమిటో నిర్వచించాము, సువార్త యొక్క సమిష్టి ప్రాథమిక అంశము విషయంలో ఏకీభవించాము, గనుక మనకు సువార్తలో గల ఆ ఐక్యత విషయంలో మనము ఎంతో నిబద్ధతగలవారమైయున్నామనియు, సత్యమును గూర్చిన మన ఒప్పింపులను త్యజించవలెనని మనము ఒకరి నొకరము అడుగకుండునట్లుగా, మనము ఒకరితో నొకరము జీవితములోను మరియు పరిచర్యలోను ఐక్యతగలవారమై యుందుమనియు చెప్పడము మనము ఐక్యతను మరియు సత్యమును వెంటాడుటకు ఒక మార్గమైయున్నదని నేననుకుంటున్నాను. కాని వాస్తవానికి మనము ఒకరి నుంచి మరొకరము భిన్నముగా నున్న ఆ యా విషయాల్లో సహితం ఉత్సహించుచు సంతోషించుచున్నాము. మనము సాదరంగా ఒకరి నుంచి మరొకరము భిన్నమైనవారమైయుంటున్నాము. మనము బుద్ధికుశలతతో ఒకరి నుంచి మరొకరము భిన్నాభిప్రాయములు గలవారమై యుంటున్నాము. మనము ప్రేమపూర్వకంగా భిన్నమైనవారమైయుంటున్నాము. కాని సత్యసంధత్వము మరియు ధృడనమ్మకము పుట్టించు స్థాయిలో, మనకు

> అన్యోన్య ఆనందమునిచ్చు విషయాల కొరకు మనము ఒకరిలో మరొకరము వెదకుచున్నాము. ఐక్యత ఆనందంగా అనుభవింపబడునట్లును, దేవశాస్త్రము గూర్చిన మన ఒప్పింపులకు సంబంధించిన ఇతర విషయాలలో న్యాయసమ్మతమైన, అంతరాత్మ ప్రబోధముల ప్రకారము పనులుచేయు విభేదాలు కలిగియుండునట్లును, ఈ విషయాలలో మనము కొంత మేరకు ఉత్సహించి సంతోషిస్తాము.
>
> — డా. జే. లిగోన్ డంకన్ III

అపొస్తలుల విశ్వాస ప్రమాణము ప్రపంచంలో ప్రతి చోట నున్న క్రైస్తవులు, అతి ప్రాధాన్యమైన నమ్మకములు మరియు అప్రాముఖ్యమైన నమ్మకముల మధ్య నుండు తేడాలను వివేచింపగలుగునట్లు సహాయకరంగా ఉంటుంది. ఈ విశ్వాస ప్రమాణమును మనము మన వ్యక్తిగత జీవితాలలోను మరియు సామూహిక సంఘ జీవితాలలోను నొక్కివక్కాణించునప్పుడు, దేవశాస్త్రము వాస్తవముగా మనలను ఒకరి నుంచి మరొకరిని విభజించదనే విషయాన్ని మనము తెలుసుకుంటాము. దానికి బదులుగా, మనము క్రీస్తు యొక్క విశ్వసనీయమైన ఇతర దాసులతో మనలను మనము ఐక్యపరచుకుంటున్నామని గ్రహిస్తాము, మరియు తద్వారా సంఘము పట్ల యేసు కలిగియుండిన ఆయన దర్శనము నెరవేర్చుచున్నవారమగుదుము.

## ముగింపు

ఈ పాఠములో అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని విశ్వాస విషయిక సుస్థిర సూత్రములను పరిచయము చేస్తూ, విశ్వాస ప్రమాణము యొక్క చరిత్ర, అది అభివృద్ధి చెందిన విధానము మరియు దాని ఉద్దేశమును గూర్చి మేము మీకు వివరించాము. దేవుడు, సంఘము, మరియు రక్షణ విషయమైన సంబంధిత సిద్ధాంతములను గూర్చి మేమొక పైపై పరిశీలనను కూడా సమకూర్చాము. వాటి మూలాధారమైన, సార్వత్రికమైన, మరియు ఐక్యపరచు స్వభావమునకు సంబంధించినంతవరకు విశ్వాస విషయిక సుస్థిర సూత్రముల ప్రాముఖ్యతను మేము పేర్కొన్నాము.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము అతి ప్రధానమైన క్రైస్తవ నమ్మకములను వందల కొలది సంవత్సరముల తరబడి క్రోడీకరించిన మిక్కిలిగా ముఖ్యమైన ఒక చారిత్రాత్మక వివరణయైయున్నది. ఈనాడు సహితం, ప్రతి క్రైస్తవ శాఖోపశాఖలోని క్రైస్తవ దేవశాస్త్ర పండితులకు ఏకీకరింపబడిన ఆరంభ విషయానికి అది ఆధారమగుచుసేయున్నది. ఈ పరంపరలో వచ్చు తరువాత పాఠములలో, అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని విశ్వాస విషయిక సుస్థిర సూత్రములను మేము యింకా ఎక్కువ వివరంగా పరిశోధిస్తాము, ప్రపంచమందంతటను క్రైస్తవ బోధలను ఐక్యపరచుచున్న లేఖనముల సత్యములకు ప్రతినిధులుగా అవి ఎలా నిలుస్తున్నాయో కూడా మనము చూస్తాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.